## వేరేవారి కలలోకి వెళ్లడం తెలిస్తే?

ఒకరి శరీరాన్ని మరొకరి ఆత్మ ఆవహించడం .. ప్రాణం లేని ఒకరి శరీరంలోకి మరొకరి ఆత్మ ప్రవేశించడం .. టైమ్ ట్రావెల్ ద్వారా ఈ కాలంలో నుంచి మరొక కాలంలోకి ప్రయాణించడం వంటి కథలతో సినిమాలు వస్తూనే ఉన్నాయి. కొత్తగా .. ఆసక్తికరంగా అనిపించే కంటెంట్ ను ప్రేక్షకులు ఆదరిస్తూనే ఉన్నారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## నిధి భవన్ లో అగ్ని ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ కార్యాలయం నిధి భవన్ లో అగ్ని ప్రమాదం సంభవించింది. బుధవారం ఉదయం అమరావతిలోని నిధి భవన్ లో మంటలు చెలరేగడంతో ఉద్యోగులు భయంతో పరుగులు తీశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. దీంతో సుమారు 300 మంది ఉద్యోగులు భయంతో కిందికి పరుగులు తీశారు.


సూర్యాపేట | గురువారం | 22-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:76 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో కేంద్రం విఫలమయింది

**అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం తలొగ్గింది**

- ఒక గొప్ప అవకాశాన్ని భారత్ కోల్పోయిందని వ్యాఖ్య
- ప్రధానికి అండగా ఉండాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు
- పాకిస్థాన్‌తో వ్యవహరించే తీరులో మోదీ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోయింది
- దేశ సమగ్రత, సార్వభౌమత్వం విషయంలో తాము ఎలాంటి రాజకీయాలు చేయబోము

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మే21,(నిజం చెపుతాం) దాయాది దేశం పాకిస్థాన్‌కు తగిన రీతిలో గుణపాఠం చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, పాకిస్థాన్ విషయంలో కీలక అవకాశాలను కేంద్రం చేజార్చుకుందని ఆయన ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.పాకిస్థాన్‌తో వ్యవహరించే తీరులో మోదీ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోయిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో అమెరికాతో సహా పలు ప్రపంచ దేశాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఎదురైనా, వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా యుద్ధాన్ని కొనసాగించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం విషయంలో తాము ఎలాంటి రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు.ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎంతో వన్నె తెచ్చారని, భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి కొనియాడారు.

# ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులు

- కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు
- కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు




# కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు..

-ఎన్ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ
-రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చేసేలా ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్
- త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్




# నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు...

- కాళేశ్వరం విచారణ నోటీసులపై మాజీ మంత్రి ఈటల ఘాటు వ్యాఖ్యలు
- కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని ప్రకటన
- అధికారికంగా ఎలాంటి నోటీసులు అందలేదు
- బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్


12

హైదరాబాద్,మే21,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిషన్ నుంచి తనకు అందబోతున్న నోటీసుల అంశంపై బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తాను నోటీసులకు భయపడబోనని, కేసీఆర్ హయాంలో జరిగిన విషయాలను అవసరమైతే వెల్లడిస్తానని ఆయన హెచ్చరిక ధోరణిలో వ్యాఖ్యానించారు. ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఈటల పలు కీలక అంశాలను ప్రస్తావించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనతో పాటు మంత్రులుగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కడియం శ్రీహరి వంటి నేతలు



ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, వారికి అప్పటి పరిస్థితులు తెలియవా అని ఈటల ప్రశ్నించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్...




- 28 మంది మావోయిస్టుల హతం
- నారాయణపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్
- మావో అగ్రనేత నంబాల కేశవరావు మృతి చెందినట్లు సమాచారం
- ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు




# పాకిస్థాన్‌లో ట్రెండింగ్‌లో రాహుల్ గాంధీ

- ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- పాక్ ఆర్మీకి ముందే సమాచారం ఇచ్చారంటూ ఆరోపణలు
- రాహుల్ వ్యాఖ్యలు పాక్ మీడియాలో ప్రముఖంగా ప్రసారం

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్‌లో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ఆయన లేవనెత్తిన ప్రశ్నలను పాకిస్థాన్ మీడియా తమకు అనుకూలంగా మలచుకుంటూ కథనాలను ప్రసారం చేస్తోంది.

# తిరుమల భద్రతకు "యాంటీ డ్రోన్" అస్త్రం..

- తిరుమల భద్రతకు ఇజ్రాయెల్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ!
- సీఎం ఆదేశాలతో తిరుమల కొండలపై 80 శాతానికి పచ్చదనం పెంపు
- స్విమ్స్‌కు అదనంగా రూ.71 కోట్ల ఆర్థిక సాయం, వైద్య సిబ్బంది నియామకం
- టీటీడీలో అన్యమతస్థులకు వీఆర్ఎస్ లేదా బదిలీకి చర్యలు




# జూన్ 21న విశాఖకు ప్రధాని మోడీ..




# అంగారకుడి నుంచి మనుషులను తెస్తారు...

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి మూడు నెలలు పూర్తి
- ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా గల్లంతు
- ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- మృతదేహాలను వెలికితీయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,మే20,(నిజంచెపుతాం) శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ప్రమాదం జరిగి మూడు నెలలు కావస్తున్నా, అందులో చిక్కుకుపోయిన కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారుపై ఆయన ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్-ఎల్‌బీసీ సొరంగం నిర్మాణంలో ప్రమాదం చోటుచేసుకుని, ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వీరిలో ఇద్దరి మృతదేహాలను మాత్రమే వెలికితీయగలిగారు. మిగిలిన ఆరుగురి ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. సుమారు 58 రోజుల పాటు సహాయక చర్యలు కొనసాగించినప్పటికీ, ఫలితం లేకపోవడంతో ప్రభుత్వం వాటిని తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో, మిగిలిన కార్మికుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ఈ ఘటనపై కేటీఆర్ తాజాగా స్పందిస్తూ, "సమర్థవంతమైన నాయకత్వం ఉంటే మూడు నెలల్లో అంగారక గ్రహం నుంచి మనుషులను తీసుకురావొచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సొరంగంలో చిక్కుకున్న మృతదేహాలను కూడా బయటకు తీసుకురాలేకపోయింది. రేవంత్ రెడ్డి గారూ, మీకు సిగ్గుగా లేదా?" అంటూ తన ట్వీట్‌లో ఘాటుగా ప్రశ్నించారు. ప్రమాదం జరిగి మూడు నెలలు గడిచినా, మృతదేహాలను వెలికితీయకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.బాధిత కుటుంబాలను ఇప్పటివరకు పరామర్శించకపోవడం, వారికి అండగా నిలవకపోవడం సీఎం రేవంత్ రెడ్డికి మానవత్వం లేదనడానికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు.తక్షణమే బాధిత కుటుంబాలను కలిసి, వారికి క్షమాపణ చెప్పి, ప్రభుత్వ సాయం అందించాలని డిమాండ్ చేశారు. "ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిసినా, కేవలం కమిషన్ల కోసమే కుటుంబాలను బలిచేశారు" అని కూడా ఆయన ఆరోపించారు.

# నారాయణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,మే 21,(నిజం చెపుతాం):భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ,34వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతూ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ టెలికమ్యూనికేషన్ విప్లవంతో దేశాన్ని 21 శతాబ్దంలోకి తీసుకెళ్లిన ధార్మినీకుడు రాజీవ్ గాంధీ అని అతి చిన్న వయసులో ప్రధానమంత్రి అయిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కంప్యూటర్లు,టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్,టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల గ్రామ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిటవరం

**- సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

సంస్థాన్ నారాయణపురం,మే21,(నిజం చెపు తాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం అని సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మండలంలోని పలు కుటుంబాల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడుతూ పేదలకు పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి వాళ్ళ అభ్యున్నతికి తోడ్పడుతుందని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థతో రోడ్డున పడ్డ కుటుంబాలు...





ఆలేరు మే 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఆర్ ఓ బి రహదారి పక్కన ఉన్న 10 కుటుంబాలు డ్రైనేజ్ వ్యవస్థతో దారి లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని పలు కుటుంబాలు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి డ్రైనేజ్ వ్యవస్థతో దారి లేక అవస్థలు పడుతున్నామని,అనసూర్య అనే వృద్ధురాలు కాలు విరిగి జారీపడిన సంఘటన మరవకముందే,బొట్ల మహేందర్ తల్లి మృతి చెందడంతో దహన సంస్కారాలకు తీసుకువెళ్లే దారి మొత్తం డ్రైనేజీ వ్యవస్థ ఉండడంతో,పక్కన ఉన్న పద్మశాలి సంఘం గోడను కూల్చివేసి తీసుకోపోయామని మా కుటుంబాలు డ్రైనేజ్ వ్యవస్థతో అనారోగ్యానికి గురై,హాస్పిటల్ బారన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు మాజీ ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కమిషనర్,అధికారులు,ఆర్ఓబి నిర్వహిస్తున్న గుత్తేదారుడు తీసుకెళ్లిన సంఘటన కూడా ఉన్నాయని,కానీ ఇవేమీ పట్టినట్టు మా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కన్నీరు మున్నీరైతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ

ఆలేరు మే 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తేదీ 21-05-2025 రెండవ రోజు శిక్షణ లో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ మొదటి రోజు జరిగిన విషయాలపై ఉపాధ్యాయులను అడిగి,ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని,విషయాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు చక్కటి బోధనలు అందించగలరని శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు పరిసరాల విజ్ఞానం,ఇంగ్లీషు పై శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు. మండల స్థాయి ఆర్పిలుగా తిరుపతిరెడ్డి, శ్రీనివాస్,చిట్టిబాబు,దశమంత



రెడ్డి,శివాయ నమః,సురేష్,సతీష్,నరేష్ లు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, ఎం. ఐ.ఎస్,ఎల్.డి. ఏ సి. ఆర్.పి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు ముద్దంగుల నరసింహ్మా**

సంస్థాన్ నారాయణపురం,మే21,(నిజం చెపుతాం):ఐటీ రంగా అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు ముద్దంగుల నరసింహ్మా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం నారాయణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అభివృద్ధి



చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. దేశాభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతగానో దోహదం చేశాయని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ డిండి పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్

డిండిమే 21 నిజంచెపుతాం :దవరకొండ నియోజకవర్గం డిండి మండలం బి ఆర్ ఎస్ పార్టి డిండి పట్టణం అద్యక్షులు గిరమోని శ్రీను కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవలే హైదరాబాద్లో చికిత్స పొంది తమ నివాసం డిండి పట్టణ కేంద్రంలో విశ్రాంతి తీసుకుంటున్న బి ఆర్ ఎస్ పార్టీ డిండి పట్టణ అద్యక్షులు గిరమోని శ్రీను ని బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ నాయక్ కలిసి పరామర్శించారు... ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పీర్ మొహమ్మద్. బి ఆర్ ఎస్ పార్టి యువజన డిండి పట్టణ అధ్యకులు రషీద్. సురేష్ మొహమ్మద్ జహంగీర్ భాసిత్. రామస్వామి రామయ్య. జహంగీర్ బాబా,కరుణాకర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు...





# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి







**- మే 21 నుండి 25 వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా క్లాసులు**

**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత,జెవివి రమేష్**

చౌటుప్పల్,మే21(నిజం చెపుతాం): విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని,తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,మే 21 నుండి 25 వరకు జరుగు జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత,జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ అన్నారు. బుధవారం రోజున చౌటుప్పల్ లోని చందన హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ ) జిల్లాస్థాయి క్లాసులు మే 21 నుండి 25 వరకు జరుగనున్నాయి. బుధవారం రోజున మొదటి క్లాసు శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ గారు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని,పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫెలోషిప్లను భర్తీ చేయాలని అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలన చెప్పి అధికారులను వచ్చి సంవత్సరం గడుస్తున్న గాని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని,రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించి,విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనపై అలవాటు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతత్వ భావాలను పెంచే విధంగా కృషి చేస్తుందని ఈ విధానంపై వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా ఈ తరం విద్యార్థి యువకులపై ఉందన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజ మార్పు కోసం,సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,మాజీ జిల్లా నాయకులు తడక మోహన్,జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్,మైసొల్ల నరేందర్,మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు, పిఎన్ఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, వరుణ్,నందుశివ, కార్తీక్,మధు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతోత్సవాల సందర్భంగా శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు





చౌటుప్పల్,మే21 (నిజం చెపుతాం): హనుమాన్ జయంతోత్సవాలను పురస్కరించుకొని తేదీ 21 మే 2025 రోజున చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ,స్వస్తి వాచనం,నవగ్రహ,మంటపారాధన మరియు ధ్వజారోహణ కార్యక్రమం దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ చారి,గౌరవ అధ్యక్షులు గోశిక బిక్షపతి,కోశాధికారి పోలోజు సూర్య శ్రీనివాస్ చారి,దేవస్థాన ప్రహరీ నిర్మాణ దాతలు మూల సుధీర్,డాక్టర్ శ్వేతా ప్రియాంక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంమరియు హనుమాన్ యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలను రామదాసు,దోర్నాల పద్మ ఋషి,ఎంఎం బాలరాజు,రుద్ర యాదగిరి,మేండే మల్లేష్,కర్నాటి జనార్ధన్,గుర్రం బాలరాజు,ఎక్కలదేవి శివకుమార్,సుంకి రవి,లావణ్య,సూర భూమేష్,ముత్యాల భూపాల్ రెడ్డి,ముత్యాల లక్ష్మారెడ్డి,ముత్యాల మోహన్ రెడ్డి,బోడిగే బాలకృష్ణ,దండా అరుణ్ కుమార్,పోలోజు శ్రీధర్ బాబు,దేప రాజు,రుద్ర యాదగిరి,భోగ వెంకటేశం,కవిత,వనం పాండు,గజ్జల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. తర్వాత శ్రీ భావన ఋషి కళానికేతన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.

# పిఎసిఎస్ చౌటుప్పల్ కార్యాలయంలో 50 శాతం రాయితీతో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ

చౌటుప్పల్,మే21 (నిజం చెపుతాం): పిఎసిఎస్ చౌటుప్పల్ కార్యాలయంలో 50 శాతం రాయితీతో జీలుగ విత్తనాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హలో మండల రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. జీలుగు భూమిలో పచ్చిరొట్ట,ఎరువు లాగా పనిచేస్తుందని తెలిపారు. జీలుగు వేసిన 40 రోజుల తర్వాత పూతకు వచ్చే దశలో భూమిని కలయదున్నాలని తెలిపారు. జీలుగా విత్తనాలు భూమిలోని నత్రజనిని స్వీకరించి,పంటకు అందజేస్తుందని తెలిపారు. మొదటగా సంఘ కార్యాలయానికి166 బస్తాల జీలుగా విత్తనాలు వచ్చాయని,రాబోయే రెండు మూడు రోజుల్లో 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు సంఘానికి వస్తున్న సందర్భంగా రైతులందరికీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,సంఘ పిఐసి మెంబర్ చెన్నగోని అంజయ్య గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ సభ్యుడు చప్పిడి




సంజీవరెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి, రైతులు ఎస్.రఘునందన్ రెడ్డి,యుద్ధం రెడ్డి,ఎస్. మల్లారెడ్డి,ఆర్.స్వామి డి.వెంకట్ రెడ్డి,కార్యదర్శి వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడులో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీవర్ధంతి

**- నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు**


మే 21 పాలకవీడు నిజం చెపుతాం న్యూస్ మండలకేంద్రములో బుధవారం నాడు మాజీప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండలకాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు,మాజీఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోట్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నతమైన చరిత్ర గాంధీ నెహ్రూ కుటుంబాలదని వారు కొనియాడారు వారు చూపిన బాటలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అందులో భాగంగానే తెలంగాణలో విప్లవాత్మ మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం



చుట్టిందని వారు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి,నరసింహ రావు,ఎలంచెర్వు బాల్ రెడ్డి మీసాల ఉపేందర్,నీమా నాయక్,మొహమ్మద్ ఖాసిం,సందీప్ , సుబ్బు గౌడ్, బుడిగే సైదులు,శ్రీను,బుర్రి వెంకయ్య, జార్జి చంద్రయ్య, సురేష్,గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైనా ఆంజనేయ స్వామి ఆలయం





**- నేడు హనుమాన్ జయంతి.**
**- బైక్ ర్యాలీలు, ఆలయాలలోప్రత్యే అభిషేకాలు,**

నేరేడుచర్ల, మే 21/ నిజం చెపుతాం న్యూస్: హనుమాన్ జయంతిని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించడానికి నేరేడుచర్ల మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయాలు ముస్తాబైనాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. హనుమాన్ జయంతి సందర్భంగా నేరేడుచర్లలో బైక్ ర్యాలీలు, హనుమాన్ చాలీసా, పారాయణాలు చేయడానికి ఆయా కామిటీలు సిద్ధం చేశారు. ఆలయ ఆవరణలను కాషాయ జెండాలతో అలకంరించారు. హింధూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు పాత నేరేడుచర్లలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ప్రధాన కూడలీలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. స్థానిక శ్రీ కోదండ రామాలయంలో 6గంటలకు, అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో ఉదయం 6.30కి ప్రత్యేక అబిషేకాలు, హనుమాన్ చాలీసా, పారాయణము నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని కోరారు.

# రోజువారి మందులతో క్షయ నివారణ మరింత సులభం

హుజూర్ నగర్ మే 21 నిజం చెపుతాం న్యూస్ మండల వైద్యాధికారి డియర్ వేణు గోపాల్ నాయక్

రోజువారి మందులతో క్షయ వ్యాధిని మరింత సులభంగా తగ్గించవచ్చని మండల వైద్యాధికారి డియర్ వేణు గోపాల్ నాయక్ అన్నారు. ఈరోజు లక్కవరం లో నిర్వహించిన క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కల్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్టయితే రోగికి ఉచితంగా మందులు అందించడంజరుగుతుందన్నారు. క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మ,ఎల్ టి రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్,వరలక్ష్మి, మరియు ఆశా కార్యకర్తలు శార, హర్ష కుమారి, సుజాత పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రలో భాగమే ఉద్యమ నేత కెసిఆర్ కు నోటీసులు

హుజూర్ నగర్ మే21 నిజం చెపుతాం న్యూస్ కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు కాలేశ్వరం ప్రాజెక్టుపై వేసిన కమిషన్ విచారణ అయిందని త్వరలోనే తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని అంటూనే నేడు కమిషన్ గడువు పూర్తి కావస్తున్న సమయంలో తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును నెరవేర్చిన ఉద్యమ నేత కెసిఆర్ కు విచారణకు రావాలని నోటీసులు అందించడం రాజకీయ కుట్రలో భాగమైననని తెలంగాణ సమాజం పరిగణిస్తుందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పేర్కొన్నారు వేపల సింగారంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అపర భగీరధుడిగా గోదావరిపై కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ ప్రజల తాగునీటి సాగునీటి అవసరాన్ని తీర్చి తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసి దేశంలోనే తెలంగాణను భారతదేశ ధాన్యాగారంగా మార్చారని అన్నారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం కాలేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్డిఎస్ఏ రిపోర్టును తుంగలో తొక్కి రైతుల భూములను ఎండబెట్టడమే కాక కెసిఆర్ పై కాలేశ్వరం ముసుగులో రాజకీయ కుట్రకు తెరలేపారున్నారు ఇటువంటి రాజకీయ ప్రేరేపిత నోటీసులు న్యాయస్థానాల ముందు



నిలబడవు అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో కక్షపూరిత రాజకీయాలకు చోటు లేదన్నారు ఇటువంటి వెకిలి నిర్ణయాలు మకిలి చేష్టలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకుంటుందన్నారు ఇప్పటికైనా ఈ చిల్లర మల్లర రాజకీయాలు మాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు ఈ సమావేశంలో మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి గుజ్జుల సుజాత అంజిరెడ్డి మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ ప్యాక్స్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఘనంగా భారతమాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ వర్ధంతి

**- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికిపూలమాలువేసి నివాళు లర్పించారు .**

నేరేడుచర్ల మే 21(నిజం చెపుతాం న్యూస్): భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి సందర్భంగా, బుధవారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఐటీ సాంకేతిక రంగం ద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామీగా నిలబెట్టి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన నాయకుడిగా యువ ప్రధాని రాజీవ్ గాంధీ గారు చరిత్రలో నిలిచిపోయారన్నారు.. వారి ఆధ్వర్యంలో భారతదేశంలో ఏర్పాటైన ఐటీ సాంకేతిక పరిజ్ఞానమే ఈనాడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశ అభివృద్ధి పదంలోకి దూసుకుపోతుందనతానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వ్యవసాయమార్కెట్



వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు ఆకారపు వెంకటేశ్వర్లు,చింతమల్ల సైదులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మండల ఎస్టి సేల్ అధ్యక్షులు పాండు నాయక్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్,నాయకులు రాచకొండ అజయ్, తోట శ్రీనివాస్,లీలామనుష్ రెడ్డి,గుంటూరు శ్రీను, సతీష్, పిచ్చయ్య, జానయ్య,రవి,సతీష్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# టిజిఆర్ జె సి ఫలితాల్లో జయ స్కూల్ ప్రభంజనం

కోదాడ , మే 21 ( నిజం చెపుతాం ) రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలోని 301 కేంద్రాలలో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం టిజి ఆర్ జె సి పరీక్ష ఫలితాల్లో కోదాడ జయ స్కూల్ కు చెందిన షేక్ ఇఫ్రా తస్నీమ రాష్ట్ర స్థాయిలో 150 మార్కులకు 138 మార్కులు సాధించిన జయ స్కూల్ 4వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని షేక్ ఇఫ్రా తస్నీమ వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా విద్యా అధికారి ఎంఈఓ సలీం షరీఫ్, జయ స్కూల్ ఉపాధ్యాయ బృందం పాఠశాల కరస్పాండెంట్ జయ స్కూల్ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జేల్లా పద్మ లు ప్రధాన ఉపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.



# సిపిఎం పార్టీ నాయకులు దిద్ద కుంట్ల నారాయణ రెడ్డి వర్ధంతి

**- సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.**

నేరేడుచర్ల, మే 21/ నిజం చెపుతాం న్యూస్:సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు దిద్దకుంట్ల నారాయణ రెడ్డి 13వ వర్ధంతిని బుధవారం నేరేడుచర్ల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అరిబండి భవన్ లో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్, నీలా రాంమ్మూర్తి, పాతూరి శ్రీనివాస్, హాఫీజ్, సట్టు శ్రీను పాల్గొన్నారు .




# రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ముత్తవరపు పాండు రంగారావు

కోదాడ ,మే 21 ( నిజం చెపుతాం ) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో నూకతోటి త్రినాధ్ అధ్యక్షతన భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాలర్పించిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాసాని శ్రీను, కాసాని వీరయ్య, మీగడ లింగయ్యా, అనుబత్తుల సుబ్బారావు, జిల్లపల్లి శ్రీనువాసరావు, రేవూరి సత్యనారాయణ, నంబూరి లక్ష్మయ్యా, లక్ష్మణ్, సత్యం, లెక్కల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ దీప్తికి గణితంలో పీ.హెచ్.డి

శేరిలింగంపల్లి, మే 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు



బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్లలో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక-ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముస్కు శ్రీనివాస్ రెడ్డి

కోదాడ, మే 21 ( నిజం చెపుతాం ) భారతదేశ మాజి ప్రధాని, ఆధునిక భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని అమీనాబాద్ గ్రామంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్క్ శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండపల్లి వాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపి చుండూరు వెంకటేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పాచ్చా బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు బోడపూడి సత్యనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు, రామినేని అప్పారావు, మీసాల లక్ష్మీనారాయణ మేకల శీను, రామినేని శీను, కీత లక్ష్మీనారాయణ, రామినేని సైదమ్మ, చిత్తలూరి వీరబాబు, గోపతి నరసయ్య బత్తిని రాజయ్య



మీసాల రాజేష్ కొండమడుగుల నరేష్ దుద్దేల నరేష్ ఇరుగు మధు సాదే సతీష్ రవీందర్ పున్నవేల్లి సీతయ్య బత్తుల శ్రీను ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి..

శేరిలింగంపల్లి, మే 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నలబైసంవత్సరాల వయసులో భారతదేశపు అతి పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి గా రాజీవ్ గాంధీ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడిగా నిలిచారు అని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. భారతదేశపు గొప్ప కుమారుడు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం హుడా కేఫ్ నందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం,పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం,టెలికాం మరియు ఐటీ విప్లవం,కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు,శాంతి ఒప్పందాల కొనసాగింపు,మహిళా సాధికారత,సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.తన తల్లి మరియు అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ



కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ,బాష్పక యాదగిరి,మారేల శ్రీనివాస్,జహంగీర్,నగేష్ నాయక్,మహిళల అధ్యక్షులు,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,ఉరిటీ వెంకట్ రావు,ఆయాజ్ ఖాన్,శేఖర్ ముదిరాజ్,నరేందర్ గౌడ్,సౌందర్య రాజన్,విజయ్ భాస్కర్ రెడ్డి, కూన సత్యం గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కావూరి ప్రసాద్, సురేష్ యాదవ్, చంద్ర శేఖర్ రెడ్డి,వినోద్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు వారి టీం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

## - చిత్రపటానికి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్య తర్వాత రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టారు అని అతను అక్టోబర్ 1984లో పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు 40 సంవత్సరాల వయస్సులో భారతదేశపు అతి చిన్న వయసులో ప్రధానమంత్రి అయ్యాడు అని అతను డిసెంబర్ 2, 1989 వరకు భారతదేశ ప్రధాన మంత్రిగా అనేక సేవలు దేశానికి అందించాలని అటువంటి గొప్ప నాయకుడికి, మహనీయునికి మరొకసారి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క



కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మే 21 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చేసినారు.



# ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ బ్రాండింగ్..

శేరిలింగంపల్లి, మే 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులను ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలుగా మార్చడంలో తీవ్ర నిబద్ధత కలిగి ఉన్నారు, అధునాతన రోగి సంరక్షణ మరియు అసాధారణ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ దృష్టిని సాధించడానికి అధికారులు ముందస్తుగా ఆసుపత్రులను సందర్శిస్తున్నారు.ఈ చొరవలో డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ తెలంగాణ కమిషనర్ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు.తెలంగాణ రాష్ట్రం నుండి 40 ఆసుపత్రులను ఎంపిక చేశారు, వాటిలో 3 ఆసుపత్రులు రంగారెడ్డి జిల్లా నుండి ఉన్నాయి.1.కొండాపూర్ జిల్లా ఆసుపత్రి, 2.వనస్థలిపురం3.షాద్‌నగర్. రోగి సంరక్షణ మరియు ఆసుపత్రి సేవలను మెరుగుపరచడానికి మెరుగైన చర్యలను సూచించారు, ఇది సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం మరియు మెరుగైన మరియు అధునాతన రోగి సంరక్షణ



కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం ద్వారా ఈ ఆసుపత్రులకు సానుకూల బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించడంలో దోహదపడుతుంది అని ఆయన తెలిపారు.గ్య సంరక్షణ బ్రాండింగ్..

# నూతన గ్రామపంచాయితీ కార్యాలయం ప్రారంభం





## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాయితీ కార్యాలయం గదులను పరిశీలించారు అనంతరం గ్రామస్తులతో ఆప్యాయతగా మాట్లాడి గ్రామానికి చెందిన పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ ప్రతి సమస్యకు పరిష్కారం చూస్తామని హామీ ఇచ్చిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేత

మాడ్గుల(మెట్రో న్యూస్): గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్టు ద్వారా సమకూర్చిన మెడికల్ కిట్లను మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్,మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య(చంటిబాబు) అందుగుల గ్రామంలో మాజీ ఎంపీటీసీ చిత్తాపురం నిరంజన్ గర్భిణీ స్త్రీలకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుద్ధపల్లిలో కొప్పుల భరత్ కుమార్ గౌడ్, కొప్పుల శ్రీరాములు గౌడ్, పందుల శ్రీకాంత్ గౌడ్ అందుగులలో సత్య కృప తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి

పాలేరు, మే 21( నిజం చెపుతాం న్యూస్ ) రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని కూసుమంచి లోని మినీ గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ రంగాన్ని తొలిసారి పరిచయం చేసి దేశాన్ని 21 వ శతాబ్దం లోకి పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్ దే అన్నారు. ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టే గుర్వయ్య, టిపిసిసి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, మంకేనా శ్రీనివాస్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్, యడవల్లి రామిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బెల్లంకొండ శరత్, బానోత్ పీర్యానాయక్, గుండా దామోదర్ రెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, రేలా ప్రదీప్ రెడ్డీ, యడవల్లి ముత్తయ్య, రమేష్ రెడ్డీ, పేంద్ర అంజయ్య, బెల్లంకొండ కిరణ్, భుపాల రెడ్డి, చెన్ను వెంకటరమణ, షేక్



నాగుల్ మీరా, కందుల వెంకన్న, సంగయ్య, లింగారెడ్డి, భిష్మాచారి, పవన్ రెడ్డీ, సైదా , నరేష్, రామారావ్, సురేందర్ రెడ్డీ, సెట్రామ్, బొంగనాయక్, మాధవరెడ్డి, కాంతారావు, రాంబాబు, నాగయ్య, మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను తనిఖీ





## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
## - పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం పర్యటన భాగంగా అశ్వాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను విజిట్ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం వైద్యశాలలోని రికార్డులను పరిశీలించి హాస్పటల్లో ఉన్న మెడిసిన్స్ పై ఆరా తీశారు అనంతరం పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడు రోగులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని, కుక్క కాటు, పాము కాటు, తేలు కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వేసవిలో ఎండ దెబ్బకు గురికాకుండా ప్రతి సెంటర్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అలాగే మందులు అందుబాటులో ఉంచాలని హాస్పిటల్స్ సిబ్బందిని ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఈ యొక్క కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి అశ్వాపురం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్కా అశోక్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# విశ్వహిందూ మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్

కల్లూరు, మే 21 ( నిజం న్యూస్) విశ్వహిందూ మహా సంఘటన దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు సత్తుపల్లి నియోజకవర్గ విశ్వహిందూ మహా సంఘ్ ఇన్చార్జిగా చెవుల నరేష్ ను నియమించారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు నియోజకవర్గాల ఇన్చార్జులను నియామక ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విశ్వవిందు మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్ కు నియామక పత్రం అందజేసినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్బంగా చెవుల నరేష్ మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్నిచ్చిన మద్దిశెట్టి సామేలు, యోగి ఆదిత్యనాథ్, మహంతు ముఖేష్ నాథ్, లక్ష్మీ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగాని శ్రీనివాస్ గౌడ్, బుక్క గంగాధర్ యాదవ్,



పుట్టబంతి హరిబాబు, పర్స సతీష్ కుమార్, కోట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పుణ్యశ్లోక రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలు భద్రాచలం నుండి ఆరంభం

భద్రాచలం, మే 21:( నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:%వీ% రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన"పుణ్యశ్లోకఅహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలు (మే21-మే31)"ఘనంగాప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శికల్లెం విజయా రెడ్డి,భద్రాచలానికి విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన నిర్వహించారు. రామునిఆశీస్సులతోఈ జయంతి ఉత్సవాల్ని ప్రారంభించడం గర్వకారణమనిఆమెతెలిపారుఅనంతరం జరిగినసమావేశంలోపాల్గొనిఅహల్యాబాయి హెూల్కర్.స్ఫూర్తిదాయక జీవితాన్నివివరించారు. అహల్యాబాయి1725లోజన్మించి,మధ్యప్రదేశ్ లోనిఇండోర్ సంస్థానాన్ని మూడు దశాబ్దాల పాటు ధర్మపరంగా పరిపాలించిన గొప్ప రాణి.ఆమె మహేశ్వర్‌ను రాజధానిగా చేసి, దేవాలయాల పునరుద్ధరణ, నదీ పరిరక్షణ, మహిళా శక్తికి ప్రాధాన్యం, పౌరుల సంక్షేమం వంటి పలు రంగాల్లో శాశ్వతసేవలుఅందించారన్నారు. రాజకీయం అనేది సేవగా భావించి, ధైర్యంగా పాలించిన అహల్యాబాయి జీవితాన్ని ప్రతి మహిళ, ప్రతి నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలి"అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్





కుంజా ధర్మ, మహిళా మోర్చా జిల్లా కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, కో కన్వీనర్లు గూడ విజయ, ముక్కెర కోటేశ్వరి, మహిళా మోర్చా నాయకులు కవిత, సునీత, బీజేపీ నాయకులు పసుపులేటి నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, పి ఉపేంద్ర, డి వెంకటేశ్వరరావు, ఎమ్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ ఘనంగా వర్ధంతి

పాలేరు, మే 21 (నిజం చెపుతాం న్యూస్) నేలకొండపల్లి మండల కేంద్రం లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహెూన్నత మైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో మనందరం నడవలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, కుక్కల హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, దోసపాటి శేఖర్, రెడ్డిమళ్ల బాబురెడ్డి, మైసా శంకర్, మోర



మల్లయ్య, గుండా బ్రహ్మం, చిట్టెంచెట్టి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు పట్టువస్త్రాల సమర్పణ

పాలేరు, మే 21 ( నిజం చెపుతాం న్యూస్ ) బుధవారం. గువ్వలగూడెం గ్రామంలో లిక్కి వీరబాబు కుమారుడైన లిక్కి గంగాధర్- నందిని వివాహ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి మేడం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనైనది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, వారి సతీమణి శాఖమూరి శ్రీదేవి, మరియు లిక్కి వీరబాబు దంపతులు, అభిమానులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం మే 21 (నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ ఆధ్వర్యంలో సాయిబాబా రోడ్డు లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసినటువంటినివాళికార్యక్రమంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీవర్ధంతి బుధవారంఉగ్రవాద వ్యతిరేక దినం'గాపాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ,దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకుందామనిఅన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చింతిరాల సుధీర్ కుమార్,నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతిరాల అరుణ్ రాజ్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు గాడి విజయ్,టౌన్ అధ్యక్షుడు ఆకుల వెంకట్,శ్యామ్,



సుభాని,ప్రశాంత్,అరవింద్,నరేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళి

మే 21 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిరాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జాల్లూరుపాడు మండలం కాకర్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్తినేనివెంకటనరసింహారావు మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి పదవి నిర్వహించిన అతి చిన్న వయస్కుడుభారతదేశానికి కంప్యూటర్లను పరిచయం చేసీ,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేసిన సమాచార విప్లవ



పితామహుడుఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించిన దార్శనికుడు అటల్ బీహారి వాజ్ పేయీ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నప్పుడు, మెరుగైన వైద్యం కోసం అమెరికాకు పంపించి,మొత్తం వైద్య ఖర్చును భరించిన మానవతా హృదయుడు శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించిన చిరస్మరణీయుడు రాజీవ్ గాంధీ.

# నేలకొండపల్లి లో చాకలి ఐలమ్మ విగ్రహం పై నిర్లక్ష్యం తగదు

పాలేరు, మే 21 (నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి లో ప్రభుత్వ గ్రామ పంచాయతీ స్థలం లో పెట్రోల్ బంక్ కు స్థలము అద్దెకు ఇచ్చారు. ఆ స్థలం ప్రక్కన చాకలి ఐలమ్మ విగ్రహం నెలకొలిపినారు. రోడ్డు పనుల్లో ప్రక్కకు జరిపిన తరువాత సరిచేస్తాము అన్నారు. పనులు అయినా తరువాత విగ్రహం ను సరి చేయలేదు. ఇప్పుడు కూడా విగ్రహం మురికి కాలువ వైపు చూస్తూ ఉంది, తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ కు ప్రాధాన్యత ఇచ్చింది, అటువంటి పోరాటం యోధురాలు విగ్రహం పై నిర్లక్ష్యం సరి కాదు



తక్షణమే విగ్రహం ను సరి చేసి రోడ్డు వైపు కు విగ్రహం ఉండేలా చూడాలి. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది, చాకలి ఐలమ్మ విగ్రహం ను సరి చేసి సరైన గౌరవం ఇవ్వాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు పసుమర్తి శ్రీనివాస్ మండల, జిల్లా అధికారులు దృష్టి కి చాలాసార్లు తీసుకెళ్లారు.

# సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)జిల్లాలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని ప్లాస్టిక్ తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, ఇది మానవాళి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా ఇతర జీవరాశులకు కూడా ముప్పుగా మారిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ప్లాస్టిక్ నిషేధానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి సెగ్రిగేషన్ చేయాలని, కలెక్టరేట్‌లో ఇప్పటికే స్టీల్ నీళ్ల సీసాలను వినియోగంలోకి తీసుకొచ్చామని వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు, వ్యాపార లైసెన్సులను రద్దు చేయడం సహా చట్టపరమైన చర్యలకు వెనుకాడరాదని



అధికారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచుల తయారీ కేంద్రాలను మహిళా సంఘాలచే ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సి ఈ ఓ గోవింద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి పి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీ డివో లు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

భద్రాచలం మే 21(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను ఈనెల 22వ తేదీ గురువారం సాయంత్రం ఐదు గంటలకు పెద్దపాడు లోని దామోదరం సంజీవయ్య మ్యూజియం ప్రాంగణంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నాం. అల్లాడి పాల్ రాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాల మహానాడు.



# ఈద్గాహ్ ప్రారంభోత్సవానికి హాజరయిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఇచ్చోడ మే 21.(నిజం చెపుతాం న్యూస్)గుడిహత్నూర్ మండల కేంద్రంలో క్షితిలవస్థకు చేరిన ఈద్గాహ్ గురించి, గుడిహత్నూర్ మైనారిటీ సభ్యులు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారి దృష్టికి తీసుకొచ్చి .నూతన ఈద్గాహ్ నిర్మించాలని కోరిన కోరికను మన్నించి తక్షణమే మాటిచ్చిన విధంగా ఈద్గాహ్ నిర్మించి ఈరోజు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఈద్గాహ్ ను బుధవారం రోజున గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనారిటీ సభ్యులు గౌరవ ఎమ్మెల్యే గారికి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈద్గాహ్ కొరకు స్థలం దానంగా అందించిన బాబు ఖాన్ గారికి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ అభివృద్ధి చేయడం తన



బాధ్యత అని అన్ని కులాల అభివృద్దే బీఆర్ఎస్ పార్టీ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నా

# కేటీఆర్ సహకారంతో స్వదేశానికి చేరుకున్న ఖానాపూర్ నియోజకవర్గం కు చెందిన పలువురు

జన్నారం, మే 21, (నిజం చెపుతాం న్యూస్): మలేషియా జైలు లో ఉన్న కడెం మండలంలోని లింగాపూర్‌కు చెందిన నరేశ్, భాస్కర్, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్,దస్తురాబాద్ మండలంలోని మున్యాలకు చెందిన రవీందర్‌లు. నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ చొరవతో మలేషియా దేశ అధికారులతో మాట్లాడి స్వదేశానికి రప్పించిన కేటిఆర్ ఇటీవల మలేషియా కి వెళ్లి జైల్లో ఉన్న ఖానాపూర్ వాసులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసిన భూక్య జాన్సన్ నాయక్. కేటీఆర్ ను నంది నగర్ నివాసంలో కలిసిన మలేసియా జైలు లో ఉన్న కడెం మండలంలోని లింగాపూర్‌కు చెందిన నరేశ్, భాస్కర్, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్,దస్తురాబాద్ మండలంలోని మున్యాలకు చెందిన రవీందర్‌ల కుటుంబ సభ్యులు. కేటీఆర్ ను చూసి భావోద్వేగం గురైన భాదితులు,వారి కుటుంబ సభ్యులు. మీరు లేకుంటే మా జీవితం లేదు అంటూ కంటతడి పెట్టిన భాదితులు వారి కుటుంబ సభ్యులు. అన్ని విధాలా అండగా ఉన్న కేటీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటాము అంటున్న భాదితులు వారి కుటుంబ సభ్యులు.







# పలు ప్రాంతాల్లో డ్రోన్ వంటి అనుమానాస్పద వస్తువులు

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో రాత్రి వేళల్లో ఆకాశంలో డ్రోన్ల వంటి వస్తువులు సంచరించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ పరిణామంతో నగర పోలీసులు అప్రమత్తమై భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. గూఢచర్యం సహా అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# మొర్రిగూడలో ఎస్సి కాలనిలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర !!



జన్నారం, మే 21, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం మొర్రిగూడలోని ఎస్సి కాలనిలో హనుమాన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలం మొర్రిగూడ గ్రామంలోని హనుమాన్ మందిరంలో పలువురు హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం హనుమాన్ దీక్షాపరులు మొర్రిగూడలోని అన్ని వీధుల్లో హనుమాన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు.అలాగే హనుమాన్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటల మధ్య హనుమాన్ శోభయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మొర్రిగూడ ఎస్సి కాలనీ భక్త బృందం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం బ్యాగుల అందజేత



జన్నారం, మే 21, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కామెర దుర్గయ్య గత ఆరు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సంఘటన మరువకముందే దురదృష్టవషత్తు ఇటీవల వారి కూతురు మౌనిక ఈనెల 19 సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకొని బుధవారం పీ సీ ఆర్ పౌండెషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యం లో 50 కేజీల బియ్యం బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమం లో పౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# "మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి"..



ఇచ్చోడ మే 21:(నిజం చెపుతాం న్యూస్)లి ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం దివంగత మాజీ ప్రధాన మంత్రి ర్జాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి గారు, వైస్ ఎంపీపీ జలె జకు గారు,మండల జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్ గారు, బోథ్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా గారు, బోథ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్ గారు , అక్క పెల్లి లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ గారు, మజీద్ ఖాన్ గారు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ రషీద్, షేఖ్ సాదిక్ గారు, షేఖ్ సిదిక్, నాయిము ఖాన్ గారు, షేఖ్ నసిర్, నడుకుంట ఆశన్న, తుమ్మల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ లో.. భారీ వర్షం




ఇచ్చోడ మే 21:(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో ఈరోజు 5:30 నిమిషం నుండి నుండి 7: 30 వరకు వరకు ఇచ్చోడ లో ఉన్నా ప్రతి గ్రామంలో భారీ వర్షం కురవడం జరిగింది. ఈ వర్షంతో ఇచ్చోడ లో వర్షపు నీరు అంతా కురిసివర్షం నీరు అంతా డ్రైనేజీ సరిగా లేక మరియు వర్షపు నీరు అంతా ప్రతి గల్లి గల్లి లో గంగా జలపాతం పరినట్టు రోడ్డుపైన నుండి నీరు ఇళ్లలోకి వెళ్లడంతో భయపడుతూ బతుకుతున్నారు. ఇచ్చోడ ప్రజలరు ఇచ్చోడ గ్రామపంచాయతీ మండల అధికారులకు మరియు మండల అధికారులు కూడా చుట్టు పక్కల డ్రైనేజీలను ముందుగానే తీయమని చెప్పడం జరిగింది. ఆర్ ఆర్ బి ఉన్న రోడ్డు పనులు చేస్తున్న అధికారులుక%ఎ%చెప్పిన మాటలను పట్టింపు లేకుండా వదిలేశారు. ఇప్పుడు భారీ వర్షం కురవడం వల్ల ఇచ్చోడ గ్రామ ప్రజలు అయ్యో మయానికి గురవుతున్నారు.

# భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.హామండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధాబైదామా,పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ



సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓకోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని

**- (హెచ్ఆర్సీఊమానవ హక్కుల కమిషన్ కి పిర్యాదు మానవ హక్కుల కమిషన్ కి పిర్యాదు**

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)లిఅక్రమంగా చెరువులలో తవ్వకాలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా చెరువుల పరిరక్షణ కోసం కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా అధికారులకు వినతపత్రాలు ఎన్ని సార్లు అందజేసిన ఇప్పటివరకు ఏమాత్రం చర్యలు లేవని కనీసం ఎంక్వయిరీ చేసిన పాపాన పోలేదని అధికారులు ప్రభుత్వాస్తిని కొల్లగొడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ పూర్తిస్థాయి నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నారని ఇది స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుందని ఎమ్మార్వో కనీసం ఆ విచారణ వైపు మొగ్గు చూపినట్టుగా కూడా అనిపించడం లేదని అక్రమణా దారులతోనే కుమ్మక్కయ్యారని అందుకే ఈరోజు వరకు చర్యలు తీసుకోలేదని, ఇప్పటివరకు చెరువులను సందర్శించి కనీసం సమాచారాన్ని సేకరించడం కోసం విచారణ కూడా చేయకపోవడం నిజంగా ప్రజలన్నా ప్రభుత్వ ఆస్తులు అన్న ఎంత చిత్తశుద్ధి లేదన్న విషయం స్పష్టంగా అర్థమైందని అందుకోసమే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఉపయోగ ఉన్నట్లుగా అనిపించడం లేదని తక్షణమే కాటారం ఎమ్మార్వోని సంబంధిత అధికారుల పై సమగ్ర విచారణ చేయాలని కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధిలోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905ని ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు చెరువులను చేరబడుతున్నారని సుమారు ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారు అని దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని కాటారం పరిధిలోని పోతులవాయ్ శివారులోని నల్ల గుంట, విలాసాగారం శంకరంపల్లి ,దేవరంపల్లి, పరికిపల్లి చెరువులలో ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై సమగ్ర విచారణ జరిపి తెలంగాణ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 సెక్షన్ 5, 6,7, వాల్టా చట్టం 2001 సెక్షన్ 3, 4, 6 పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి




మట్టిని దోచుకుంటున్న వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని గత 20రోజుల నుంచి పలుమార్లు కలిసిన వినతులు అందజేసిన అధికారులు పట్టించుకోకపోవడాన్ని వాళ్ళతో కుమ్మక్కయ్యారన్న విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకున్నామని అధికారులకు మీడియలో ఎన్నిసార్లు చెరువుల ఆక్రమణకు సంబంధించిన కథనాలు వచ్చిన బెకాతారు చేశారని అధికారులకు మీడియా అన్న ప్రజాసంఘాలన్నా, ప్రజాసంఘాల వినతులన్నా ప్రజలన్న ప్రభుత్వ ఆస్తులు అన్న ఏమాత్రం చిత్తశుద్ధి లేదు అన్న విషయం చాలా స్పష్టమైందని ఇప్పటి వరకు కూడా అక్రమ తవ్వకాలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉన్నారని అందుకోసమే హెచ్ ఆర్ సి మానవ హక్కుల కమిషన్ఊ ఆశ్రయించమని పూర్తి స్థాయి విచారణ జరిపి చెరువులను పరిరక్షించే విధంగా వాటిని ధ్వంసం చేసిన వారిపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తక్షణ చర్యలు ఉంటాయని ఆశిస్తున్నామని అన్నారు.

# అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్ : కార్పొరేటర్ బన్నాల

**- అభివృద్ధిలో నంబర్ (1) చిల్కానగర్ డివిజన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 21 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్లో సుమారు 39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ పనులను పరిరక్షించిన కార్పొరేటర్ బన్నాలఅనంతరం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంగం మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తూ భవనాన్ని నిర్ణీత సమయంలో నిర్మించి కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో అందుబాటులోకి తెస్తామని కొని ఆడారు, ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల వారధిగా నిలుస్తుంటారని , వారి పాత్ర ఎంతో ఉంటుందని కొనియాడారు. అదేవిధంగా జిహెచ్ఎంసి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా



తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కాలనీ వాసులకి ఇలా పనులు చేస్తూ రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు, చిల్కానగర్ డివిజన్లో సుమారు 90 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు జరిగాయని చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ ముఖ్యంగా ఈ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న మా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు



డీ ఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, బ్యాంక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎండీ గఫూర్, మనోజ్, శ్రీనివాస్, సందీప్, రమేష్ , మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారి నివాసంలో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతి వేడుకలు



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 21(నిజం చెవుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే గారి నివాసంలో బుధవారం రోజు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వారి కుటుంబ సభ్యులు దేశం కోసం దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని చివరకు ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు ఆయన ప్రధానిగా ఉన్నపుడు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అందులో ముఖ్యంగా 18 సంవత్సరలు నిండిన యువతి యువకుల ఓటు హక్కును కల్పించారని వారు అన్నారు అలాగే దేశం లో ఐటి రంగాన్ని తెచ్చి దేశానికి ఐటి సేవలను అందించారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, వివేకానంద మాజీ కౌన్సిలర్, పండరి రెడ్డి,రామ కృష్ణ, దత్తు గౌడ్ మాజీ ఎంపిటిసిలు, సంగన్న న్యాయవాది, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్,శంకర్ ముదిరాజ్,సంజీవ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,వాయిద్,నారాయణ మాజీ ఎంపీటీసీ, గైని సంగమేశ్వర, పండరి నాథ్ మాజీ ఎంపీటీసీ,శ్రీకాంత్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం ఏమాత్రం ఉండద్దు




**- నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 21(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ (ఆ)మండల కేంద్రంలో నూతనంగా వేస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం ఏమాత్రం ఉండద్దని నాణ్యమైన మెటీరియల్ వాడాలని ఎమ్మెల్యే వారికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు నారా గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు, సంగమేశ్వర్ సెట్, సాయిలు, గోవిందరావు,పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన,ధీరత్వం మహిళా సాధికారతకు నిలువుటద్దం రాణి అహల్యా బాయి హెూల్కర్





**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 21 (నిజం చెబుతాం)రాణి అహల్యాబాయి హెూల్కర్ 300 వ జయంతి సందర్భంగా ఎదులాబాద్ రంగనాయకుల స్వామి వారి ఆలయంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి మహా హారతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మకుటం వంటి అనేక ధీర వనితల జీవిత చరిత్రలు నేటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరాఠా పాలకుల్లో సుపరిపాలన,ధీరత్వం,ప్రణాళిక బద్ధమైన సరళమైన పన్నులు వంటి అంశాల ద్వారా గొప్ప పాలన అందించిన అహల్యా బాయి మొట్టమొదటి సారి ఆమె నేతృత్వంలో మహిళా సైనిక దళం ఏర్పాటు అయ్యింది పాలనలో నిక్కచ్చిగా చెప్పే తీర్పుల ద్వారా న్యాయం విషయంలో గొప్ప పరిణతి.నేటి రాజకీయ నాయకులు ముఖ్యంగా మహిళా సోదరీమణులు ఆ మహా యోధురాలిని ఆదర్శంగా తీసుకోవాలిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బోగ శ్రావణి ,బీజేపీ జిల్లా మేడ్చల్ రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి,గిరిజన మోర్చా జాతీయ నాయకులు బిక్కు నాయక్, ఘట్కేసర్ మండల అధ్యక్షులు బస్వ రాజు గౌడ్,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మి వేణుగోపాల్,శోభా రెడ్డి,విజయ లక్ష్మీ,సుగుణ రెడ్డి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు...

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ శిక్షణా శిబిరం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 21 (నిజం చెపుతాం) ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ఉప్పల్ మరియు లక్ష్ -ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉద్యోగ శిక్షణా శిభిరాన్ని ఏర్పాటు చేసింది. శిక్షణను ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ కళాశాల , లక్ష్ - ఇన్ఫోసిన్ ఫౌండేషన్ తో ఒప్పందం కుదుర్చుకుందని , అందులో భాగంగా స్కిల్ ట్రైనింగ్ ఉద్యోగ శిభిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉప్పల్ కళాశాల లో డిగ్రీ చివరి సంవత్సరం పూర్తయిన విద్యార్థులే కాకుండా ఇతర ప్రభుత్వ , ప్రైవేట్ కళాశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, మంచి కంపెనీలల్లో మంచి జీతం తో ఉద్యోగం పొందేలా ఈ శిక్షణ దోహదపడుతుంది , విద్యార్థులు వినియోగిన్చుకోవాలని కోరారు. కళాశాల ఉద్యోగ , ఉ పాధి , కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ , డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ శిక్షణలో విద్యార్థులు , ఇంటర్వ్యూ స్కిల్స్ , రెస్యూమే ఎలా ప్రిపేర్ చేసుకోవాలి ,కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా వృద్ధి చేసుకోవాలి , విద్యార్థులకు మోక్ ఇంటర్వ్యూ లు నిర్వహించి , ప్రాంగణ నియామకాలకు సిద్ధం చేస్తామని , విద్యార్థులు ఈ శిక్షనను పూర్తి స్తాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి ప్రసాద్ , %చీరూ% ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వనాథ్ కుమార్ , లక్ష్ - ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రైనర్ మంజుల పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం ఒక వారం రోజులు ఉంటుందన తెలిపారు. శిక్షణ అనంతరం త్వరలో డిగ్రీ చివరి సంవత్సరం మరియు డిగ్రీ పూర్తైన విద్యార్థులకు ప్లేసెమెంట్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 21 ( నిజం చెపుతాం)రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి .సెల్ ,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి..!





**- మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 21 (నిజం చెపుతాం)వాటర్ వర్క్స్ ఎండిని కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టాలన్నారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గం లోని కార్పొరేటర్ లతో కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని కలిసి నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎల్ బి నగర్ ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మధుయాష్కి ,వజ్రేష్ యాదవ్ ,జి హెచ్ ఎం సి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి...





నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 21 ( నిజం చెపుతాం)జూన్ 2 నతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సంబంధించిన సమావేశం ఎస్పీ యోగేష్ గౌతం తో కలిసి సమీక్షించారు. జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ మరియు మున్సిపల్ కమీషనర్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, సిపిఓ స్పీచ్ కు సంబంధించిన వాటిని చూడాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు డీఈవో ఆధ్వర్యంలో నిర్వహించాలని మైక్ ఇతర సదుపాయాలు డిపిఆర్ఓ నిర్వహించాలన్నారు. డి ఎం హెచ్ ఓ వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఫైర్ ఇతర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జూన్ 2 న పరడే గ్రౌండ్ లో అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బార్కెట్లు ఇతర పార్కింగ్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లింగయ్య జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి, సుర్వి మురళి గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 21 ( నిజం చెపుతాం)దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని ఉప్పల్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్, శ్రీకాంత్ యాదవ్,



సంధ్యారాణి, రాజిరెడ్డి తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

# శ్రీ సంత్ సేవాలాల్ భవాని మాత మందిరానికి విరాళాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 21(నిజం చెపుతాం)కల్హేర్ మండలం. మేట్టి కుంట తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ భవాని మాత ఆలయానికి విరాళాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ వారితోపాటు కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, అలికాన్ పల్లి తజా మాజీ సర్పంచ్ రవీందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గుర్రపు బాలరాజ్,మారుతి నాయక్,కిషన్ నాయక్, హరి, పడితే నాయక్, రూప్ సింగ్, జైపాల్, రవీందర్, రాములు నాయక్, దశరథ్, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు



# భవాని మాత సేవాలల్ మహరాజ్ గారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 21(నిజం చెపుతాం)సిర్గాపూర్ మండలం మూణ్య నాయక్ తండాలో(వాసర్) భవాని మాత సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బుధవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు జగదీష్ మహారాజ్, మాజీ సర్పంచ్ రాంసింగ్, లచ్చు నాయక్, బిక్కు నాయక్, తౌర్యి నాయక్, శంకర్ నాయక్, బద్దు నాయక్, పుండ్లిక్, తుకారం, వెంకట్, తండా ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఆఖండ హరినామ సప్త కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 21(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజక వర్గం కల్హేర్ మండల్ ఇంద్రానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆకండ హరినామ సప్తహ కార్యక్రమంలో బుధవారం పాల్గొని దైవ దర్శనం చేసుకున్న అనంతరం అవధూత్ మహారాజ్ గరిని దర్శించుకుని సప్త కార్యక్రమానికి కొంత విరాళాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ వారితోపాటు కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, ఇంద్రానగర్ తాజా మాజీ ఉప సర్పంచ్ ఉప్పరి నాగనాథ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు,జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గుర్రపు జ్ఞానేశ్వర్, సివిల్ కాంట్రాక్టర్ ఉప్పరి సంగయ్య, ఉప్పరి హనుమన్లు,విఠల్



సాగర్, గణపతి, నర్సింలు, ఉప్పరి తుకారం, జైపాల్,సురేందర్, మోహన్ ,పీరయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో సినీ థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా

జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది.

# నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేక టీకా క్యాంపెయిన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లాలో మే 21 నుంచి 28 వరకు క్యాచప్ క్యాంపెయిన్ పేరిట ప్రత్యేక టీకా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.రాజశ్రీ తెలిపారు. టీకాలు మిస్సైన 2,569 మంది పిల్లలు, 409 గర్భిణుల కోసం 705 టీకా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు పాల్గొంటారని వివరించారు.

# నిజామాబాద్: ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21 (నిజం చెపుతాం):- ఇంటి నిర్మాణం కోసం లంచం అడిగి నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గొట్టుముక్కల పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి చిక్కాడు. పంచాయతీ కార్య దర్శి గంగామోహన్ ఓ ఇంటి నిర్మాణం కోసం లంచం అడగటంతో దరఖాస్తుదారుడు ఏసీబీని ఆశ్రయించాడు. రూ.18,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21 (నిజం చెపుతాం):- కమ్మర్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ఆధునిక భారతీయ పితామహుడు రాజీవ్ గాంధీ అని, తన ఆశయాలు కొనసాగాలని కొనియాడారు.

# నా బాయ్ ఫ్రెండ్ అమ్మాయిలను సప్లై చేస్తున్నాడు: డీఎంకే నేత ప్రేయసి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 21 (నిజం చెపుతాం): డీఎంకే పార్టీ నాయకుడి ప్రేయసి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ప్రియుడు దేవసేయల్ అమ్మాయిలను రాజకీయ నాయకులకు సప్లయ్ చేస్తున్నాడంటూ తెలిపింది. దీనిపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్ ఈ కేసును సుమోటోగా తీసుకుని, తక్షణమే దర్యాప్తునకు ఆదేశించింది. కాగా దేవసేయల్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మోసం చేయడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దీంతో డీఎంకే పార్టీ దేవసేయల్ను పార్టీ సస్పెండ్ చేసింది.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న డిఈ హరి నాయక్




వెల్దండ (నిజం చెపుతాం )మే 21: వెల్దండ మండలం, చెర్కూర్ గ్రామంలో ఇందిరమ్మ పిల్ల నిర్మాణ పనులను పరిశీలించడంలో భాగంగా డీఈ హరినాయక్, వెల్దండ హౌసింగ్ ఏఈ పల్లవి, చెర్కూర్ విలేజ్ సెక్రటరీ హరిణి , కల్వకుర్తి ఏ ఈ కేదార్నాథ్, పరిశీలిస్తూ 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్లకు ఎక్కువ కాకుండా ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు. ఇందులో గ్రామ ప్రజలు, కాటిక మల్లయ్య, బ్రహ్మం, చెన్నారం వీజేంద్ర చారి, చెన్నారం భిక్షపతి, కాటిక యాదయ్య, లక్ష్మయ్య, భీమరాజు, రామకృష్ణ, బాలకృష్ణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి రైతుకు గుర్తింపు కార్డు...



వెల్దండ( నిజం చెపుతాం) మే 21: వెల్దండ మండల పెద్దాపూర్ తుంకిబండతండ లో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రీ లో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ లో రైతులందరికీ రైతు గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేయడం ప్రారంభించారని అగ్రికల్చర్ ఏఈఓ గణేష్ తెలిపారు. తద్వారా రైతుల భూమి వివరాలు ఆన్లైన్ చేయబడి రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వబడుతుంది. ఆధార్ తో దేశంలో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లు, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతుకు 11 నెంబర్లతో కోడ్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరములను, రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా రైతుకు గుర్తింపు కార్డును కేటాయించడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్దిదారులు లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, అయ్యన్న, పాపయ్య, ఇంద్రారెడ్డి, జంగయ్య, చిట్టెమ్మ , మహిళ రైతులు పాల్గొన్నారు.

# నేడు కాకినాడలో టీడీపీ జిల్లా మహానాడు





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మే 21: -కాకినాడ జిల్లా కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో జిల్లా మహానాడు నిర్వహిస్తున్నారు. గురువారం రాజా ట్యాంక్లో ఉన్న గోదావరి కళాక్షేత్రంలో ఈ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశారు. ఇప్పటికే కాకినాడలోని ప్రధాన కూడళ్ళలో భారీ ఎత్తున స్వాగత ఏర్పాటులతో కూడిన బ్యానర్లను ఏర్పాటు చేసి కాకినాడను పసుపు మయంగా మార్చారు. గురువారం నిర్వహించే మహానాడుకు పలువురు ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు హాజరై పలు తీర్మానాలను ఆమోదిస్తారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వెల్లడించారు. గురువారం జ్యోతుల సభ జరిగే ప్రాంతాన్ని సందర్శించారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించారురాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం 126.34 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజక వర్గానికి రూ. 72.03 కోట్లు మంజూరు కాగా 15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి 14.00 కోట్లు మంజూరు కాగా 3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో 4334 మంది దరఖాస్తులు చేసుకోగా 9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ. 22.19 కోట్లు మంజూరు చేయగా 5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ శాఖలకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మే చివర నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గల ఆయన రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు పీసీసీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి జిల్లా దిశా కమిటీ నెంబర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్స్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోషల్ మీడియా కన్వీనర్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ నాయకులు ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)బుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతో భివృద్ధి సాధిస్తుందని,మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు.పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు, తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన 503 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు,యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి

**- పట్టణ, అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య**



వేములవాడ మే 21 (నిజం చె పుతాం)వేములవాడ పట్టణం తిప్పాపురం లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు.ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు.ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరంపు రాకేష్ నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్,ముప్పిడి శ్రీధర్, వలి నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆనుమతులు లేని ప్రయివేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలి

## - వినతి పత్రం అందించిన భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్:



రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 21, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ప్రైవేటు పాఠశాలలు ప్రారంభించి అడ్మిషన్స్ తీసుకుంటున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు పుట్ట గొడుగుల్లా పుట్టుకోస్తున్నాయని అన్నారు. పర్మిషన్ రాక ముందే ఆయా పాఠశాలల గురించి సోషల్ మీడియాలో, హొర్డింగ్ ద్వారా, కరపత్రాలు ద్వారా ప్రచారాలు నిర్వహిస్తున్నారని, అలాగే సమ్మర్ క్యాంప్ పేరు చెప్పి క్యాంపు కు వచ్చిన వారికి అడ్మిషన్ ఫీజు ఫ్రి అంటూ పిల్లల తల్లి, దండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు, ఇదంతా అధికారుల నిర్లక్ష్యం వల్లనే వారి పర్యవేక్షణ లోపం వల్లనే ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టను సారంగా వ్యవరిస్తున్నారని అన్నారు, అలాగే కొన్ని ప్రయివేట్ పాఠశాలలు సెకండ్ బ్రాంచ్ పేరు మిద వేరు వేరు భవనాలలో క్లాస్ లు నడిపిస్తున్నారని, ఇదంతా అధికారులు చూసి చూడ నట్టు వ్యవహారిస్తున్నారని అన్నారని, ఇప్పటికైన అధికారులు అనుమతి లేని పాఠశాలాల పైన, ఇష్టను సారంగా తొక పేర్లు తగిలిచ్చుకొని వేలల్లో పిజులు వసూలు చేస్తున్న, పాఠశాలపై చర్యలు తీసుకోవాలనీ కోరారు లేని పక్షములో ఆయా పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంజిత్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం



వేములవాడ మే 21 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో(మగ) రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలు చాలావరకు పాడైపోయినట్లు తెలుస్తోంది.మృతదేహాలను బయటకు తీసే పనిలో గజ ఈతగాళ్ళు,పోలీసులు నిమగ్నమయ్యారు.గతంలో కూడా పలు మృతదేహాలు గుడి చెరువులో లభ్యమయ్యాయి.

# అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని పట్టుకున్న ఇస్వీ పోలీసులు



## - అక్రమ మద్యాన్ని తలించొద్దని హెచ్చరించిన ఎస్సై డాక్టర్ నాయక్

ఆదోని మే 21 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప తాలూకా నాగరహాల్ గ్రామం నుండి అదోనికి ఏపీ 21 టిజెడ్ 6047ఆటోలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న 9 బాక్సులు కర్ణాటక మద్యాన్ని ఇస్వీ పోలీసులు పట్టుకున్నారు పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన బోయ వీరేశ్ %ం/శీ% బోయ శేకన్న వయసు 41 అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తున్నాడని రాబడి సమాచారంతో ఇస్వీ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంతేకూడ్లుర్ బస్టాండ్ సమీపములో పట్టుకుని సదరు వ్యక్తినిహెఅరెస్ట్ చేసిహెసుమారు 864 కర్ణాటక టెట్రా ప్యాకెట్ల మద్యాన్ని, మరియు ఆటో ను సీజ్ చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జరిచేసినట్లు ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రామయ్య కిరణ్ కుమార్ వీరభద్ర పాలాక్షి,లు ఉన్నారు

# యమునా నదీ తీరంలో అరుదైన తోడేలు ప్రత్యక్షం!

దేశ రాజధాని ఢిల్లీలో ఊహించని రీతిలో అరుదైన వన్యప్రాణి కనిపించింది. దశాబ్దాలుగా కనిపించని భారతీయ బూడిద రంగు తోడేలు ఒకటి యమునా నది పరిసరాల్లో సంచరిస్తున్నట్లు తెలియడం వన్యప్రాణి ప్రేమికులను, నిపుణులను ఆశ్చర్యానికి గురిచేసింది. యమునా నది పరిసరాల్లోని పల్లా ప్రాంతంలో వన్యప్రాణి ఔత్సాహికుడు హేమంత్ గార్గ్ దీనిని గుర్తించారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 21 (నిజం చెపుతాం)మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వనపర్తి జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మతపెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో%స్త్ర% జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నార.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 3 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా జిల్లాలో ఏచిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ %్గ%నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, మావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ శాంతి సంఘ సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఎన్ వెంకటేశ్వర్లు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి పశువైద్యశాఖ ఏడి, మీరజ్ అహ్మద్, వెటర్నరీ డాక్టర్, మల్లేష్, జిల్లాలోని గోషాల నిర్వహకులు, వివిధ కులాల మత పెద్దలు పాల్గొన్నారు.



# యువజన భానుడు మన రాజీవుడు...

## - రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్.

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 21 చిలకలూరిపేట :ప్రపంచంలో ఏ దేశంలో లేని యువ శక్తి భారతదేశంలో ఉందని, దేశ భవిష్యత్తు యువత భవిత మీదే ఆధారపడి ఉందని గ్రహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాలలో శాశ్వత వెలుగులు నింపిన యువజన భానుడు మన రాజీవుడని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించడం కోసం కృషిచేసిన రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ గారి వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు రాజీవ్ గాంధి చిత్రపటానికి పూలు, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి దేశ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తే నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా యువత భవితను నిర్వీర్యం చేశారని విమర్శించారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూప్రపంచంలోనే అతి పిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎన్నికై మిన్నగా పరిపాలన సాగించిన పాలనా దక్షుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలుగన్న సంపూర్ణ గ్రామ స్వరాజ్య సాధన కోసం జవహర్ రోజ్గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఢిల్లీ నుంచి నేరుగా ప్రతి పల్లె కి నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లికార్జునరావు, కాటూరి కోటేశ్వరరావు ఎప్పాల అంజిరెడ్డి తాళ్లూరి నాగేశ్వరరావు రెడ్డెం నర్సిరెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు



కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు కారుచోల స్వప్న కుమార్, షేక్ బాజీ, షేక్ మహమ్మద్ రఫీ, సుంకర హరిబాబు, దాసరి శ్యాంబాబు, మిరియాల వెంకటరత్నం, దావల మరియదాసు, ఎరసాని కోటేశ్వరరావు, షేక్ దాదాసాహెబ్, షేక్ మస్తాన్ వలి, కోవూరు రాజా, జొన్నల రాజశేఖర్ రెడ్డి, కుంచాల ఆంజనేయులు, జి గోపి, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, ఉప్పాల బాబు, పెదలంక వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి కోటయ్య, షేక్ వలి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపల్ ఉద్యోగులపై చర్యలపై ప్రజల్లో మిశ్రమ స్పందన

## - తప్పు చేసిందెవరు..?
## - తప్పించుకొని తిరుగుతున్నదెవరు..?
## - చేయని తప్పుకు బాధ్యులు చేశారని కొంతమంది ఉద్యోగుల గోడు
## ఆ కమిషనర్ పై చర్యలు లేవా?

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 21చిలకలూరిపేట మున్సిపాలిటీలో సంచనలం రేకిత్తించిన కుంబకోణంలో 10 మంది ఉద్యోగులు సస్పెండ్ కు గురికావడం, పలువురు ఉన్నతాధికారులు శాఖ పరమైన విచారణకు ఆదేశించటం తెలిసిందే. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగిని చేసిన తప్పుకు సస్పెండ్ అయిన ఉద్యోగులు , ఉన్నతాధికారులు కూడా తప్పు చేసినవారేనా? అనే విషయంలో ప్రజల నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తుంది. ఇంకా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న కొంత మంది ఉద్యోగులను ఎందుకు వదలివేశారు.? సంబంధంలేని వ్యక్తులను ఎందుకు బాధ్యులు చేశారు..అనే విషయంపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతుంది

### అవినీతి జరిగింది ఇలా...

చిలకలూరిపేట మున్సిపాలిటీలో గతంలోనే వెలుగులోకి వచ్చిన నిధుల దుర్వినియోగ ఘటనపై ప్రస్తుత ప్రభుత్వంలో పురపాలక పరిపాలన శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఐ. గంగాభవాని రూ.34,34,397లను నకిలీ రశీదుల ద్వారా దుర్వినియోగం చేసినట్లు గుర్తించబడింది. ఈ మొత్తం నుండి రూ.12,94,024/-ను తిరిగి చెల్లించినప్పటికీ మిగిలిన రూ.21,40,373లు ఇంకా వసూలు కావాల్సి ఉంది. ఈ అవినీతి ఇలా ఉంటే జూనియర్ అసిస్టెంట్ షరాఫ్‌గా పనిచేసిన నక్క జెస్సీ ప్రవీణ్ కుమార్ రూ.13,67,185లను బ్యాంకులో జమచేయకుండా దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనలు గతంలో జరిగితే ఈ ఏడాది కేసులు నమోదు చేయడం విశేషం.ఈ రెండు ఘటనలపై ఈ ఏడాది జనవరి 25వ తేదీ చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ల్లో కేసులు నమోదు చేయబడ్డాయి.

### ఆ కమిషనర్ పై చర్యలు లేవా?...

మొదటగా గంగా భవాని ను ఉద్యోగంలో తీసుకొని ఆమెకు షరాఫ్ షీట్ కేటాయించిన కమిషనర్ కు సంబంధం లేదా అయితే గంగాభవాని ఆ మున్సిపల్ కమిషనర్ హయాం నుంచే అవినీతి పాల్పడలేదా దొంగ బిల్లులు ఇచ్చి మున్సిపల్ డబ్బును వాడుకోవడం ప్రారంభం కాలేదా అయితే ప్రారంభం నుంచి ఉన్న ఆ కమిషనర్ పేరు వదిలేసి మిగతా కమిషనర్ల పేర్లను తెరపై తీసుకుని రావడం పై చిలకలూరిపేట ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

### తప్పు చేసిందెవరు..? తప్పించుకొని తిరుగుతున్నదెవరు..?..

2019 నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతికి పాల్పడిందని గతంలోనే వెలుగులోకి వచ్చింది. కౌన్సిల్ సభ్యులు సైతం ఈ అవినీతిపై సమావేశాల్లో ప్రశ్నించారు. తప్పు జరిగిందని, తిరిగి నగదు రికవరీ చేయడానికి ప్రయత్నిస్తున్నామని అప్పటి మున్సిపల్ కమిషనర్ తప్పుకొనే ప్రయత్నం చేశారు. అసలు ఈ వ్యవహారంలో గతంలో ముగ్గురు రెవిన్యూ క్లర్కులు (ఏ-1), రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేసిన వ్యక్తి పేర్లు లేకపోవడం విశేషం. ఇక్కడ ఒక విషయం గమనించాలి. ప్రస్తుతం అవినీతిలో నలుగురు రెవిన్యూ క్లర్కులను సస్పెండ్ చేశారు. ఈ సంఘటన జరిగిందని చెబుతున్న కాలంలో మరో ముగ్గురు రెవెన్యూ క్లర్కులు విధులు నిర్వహించారు. ఈ వ్యవహారంలో వారిని ఎందుకు తప్పించారు. ఆ అనంతరం వచ్చిన వారిపైనే చర్యలు తీసుకున్నారన్నది సమాధానం లేని బేతాళ ప్రశ్న. ఇక్కడే మరో విషయం గమనించాలి. ప్రతి రెవెన్యూ క్లర్కు రెవిన్యూ ఆఫీసర్ కనుసన్నల్లోనే పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి పత్రంపై ఆర్వో సంతకం, అజామాషి తప్పని సరి. నలుగురు రెవెన్యూ క్లర్కులపై చర్యలు ఉన్నప్పుడు అప్పడు బాస్‌గా వ్యవహరించిన ఆర్వోపై కూడా చర్యలు ఉండాలి కదా. ఇదే క్రమంలో ప్రస్తుతం సస్పెండ్‌కు గురైన నలుగురు రెవెన్యూ క్లర్కులపై చర్యలు ఉన్నప్పుడు, వారి కన్నా ముందు పనిచేసిన వారిని ఈ వ్యవహారంలో ఎందుకు తప్పించారు.దీంతో ఆర్వోగా పనిచేసిన వ్యక్తిపై ఎందుకు చర్యలు లేవన్నది ప్రజలను తొలస్తున్న మరో ప్రశ్న. కొసమెరుపు ఏమిటంటే అప్పట్లో ఆర్వోగా పనిచేసిన వ్యక్తి బదిలీపై వెళ్లి తిరిగి పదోన్నతిపై చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయానికి మేనేజర్‌గా రావడం. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. న్యాయం అనేది ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తించాలి. నేరం చేసిన వారిని శిక్షించడమే కాదు, నేరం చేయని వారిని కూడా రక్షించాలి. న్యాయం అంటే తప్పు చేసిన వారిని శిక్షించడం, తప్పు చేయని వారిని అన్యాయంగా శిక్షించకుండా రక్షించడం. మరి ఈ దిశగా ఉన్నతాధికారులు ఆలోచిస్తారా...!!:





# ఫ్రెండ్లీ పోలీసింగ్ లో పస్ర పోలీస్ ఉత్తమం



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే కాగా అందులోనూ అత్యుత్తమ సేవలు కనబరిచిన ఎస్ హెచ్ ఓ ల కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజల అభిప్రాయ సేకరణ చేయగా రాష్ట్రంలోనే టాప్ 10 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లలో ములుగు జిల్లా నుండి పస్ర ఎస్సై కమలాకర్ ఒకరిగా నిలవడం అభినందనీయం. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలతో మమేకమౌతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థకు మారుపేరులా నిలిచిన పస్ర ఎస్సై కమలాకర్ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఇట్టి విషయమై జిల్లా ఉన్నతాధికారులు తోటి అధికారులు పస్ర ఎస్సై కీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పస్ర ఎస్సై గారు మాట్లాడుతూ తనకు ఎల్లవేళలా అండగా ఉన్న పోలీసు సిబ్బంది కి ఉన్నతాధికారులకు తనకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# యోగా సాధనపై గ్రామ స్థాయి వరకు అవగాహన...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మే 21:-నేటి నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగా సాధనపై జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిల వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా క్రీడా మైదానం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యోగ ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో జె వెంకట్రావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి శ్రీనివాస్ కుమార్, వివిధ యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాలోని వివిధ అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. యోగాంధ్ర-2025 థీమ్ ద్వారా నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం






చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయనున్నామని ఆయన తెలిపారు. జిల్లా దేవాలయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లోనూ ఈ నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ నెల రోజుల పాటు జరిగే యోగా ఆంధ్ర 2025 కార్యక్రమం విజయవంతం చేసేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘన నివాళి.**

బయ్యారం:మే. 21.(నిజం చెపుతాం)మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై



రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో సంస్కరణలు చేపట్టిన గొప్ప నేతని,ఐ. టి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,ప్రజల కోసం తన ప్రాణాలను వదిలిన గొప్ప నాయకుడని,రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేంత వరకు పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి,కంబాల. ముసలయ్య,కారుబోతుల రామ్మూర్తి, కడియాల వెంకటరామయ్య,బొమ్మ కంటి రాంబాబు,చల్ల సురేష్,అన్నపూర్ణ,పాతూరు శీను,అశోక్ రెడ్డి,సీతారాంరెడ్డి,సపోర్ట్ రాందాస్, సతీష్,శివ,యాకూబ్,చారి, రామయ్య, మోహన్ జీ, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ముమ్మిడి లక్ష్మణ్ కు న్యాయం చేయాలి**
**-జెసి ని కలిసిన కాకినాడ సీనియర్ జర్నలిస్టులు**
**-కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 21:-జర్నలిజంలో 20 సంవత్సరాలు పైబడి ఉన్న ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్ పై పని కట్టుకొని అదే విధంగా సోషల్ మీడియా వివిధ రకాల మాధ్యమాలను వాడుతూ కొంతమంది విషప్రచారం చేస్తున్నారని, జర్నలిస్టుగా ఉన్నది ఉన్నట్టు రాస్తే ఇటువంటి ప్రచారాలు చేయడం ఎంతవరకు భావ్యమని కాకినాడ జిల్లా సీనియర్ జర్నలిస్టులు దుర్రాని, వాతాడ నవీన్ రాజ్, శివ నారాయణ రెడ్డి, కృష్ణంరాజు కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను బుధవారం కలిసి విన్నవించారు. పిఠాపురం నియోజకవర్గం ఎఫ్.కే పాలెంలో అక్రమ మట్టి తవ్వకాలకు సంబంధించి కథనాలు రాయడం వలన కొంతమంది అక్రమార్కులకు వాస్తవాలను రాయడంతో మట్టి మాఫియా కి సంబంధించిన వాళ్ళు ఫేస్ బుక్ ఇతర మాధ్యమాలను వాడుతూ అసభ్యకర పోస్టులను ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ముమ్మిడి లక్ష్మణ్ పై ప్రతిరోజు అదే పనిగా పెడుతున్నారని జెసికి తెలియజేశారు. జర్నలిస్టుల మనోభావాలు






దెబ్బతినే విధంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. దీనిపై స్పందించిన జెసి రాహుల్ మీనా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, కొంతమందిని కూడా గుర్తించడం జరిగిందని త్వరలోనే అరెస్టు చేయడం జరుగుతుందని జెసి రాహుల్ మీనా హామీ ఇచ్చారు. కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ పిలుపుమేరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు వర్షానికి సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకొని వర్షంలో నిరసన, ధర్నాను చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు దుర్రాని, వాతాడ నవీన్ రాజ్, శివ నారాయణ రెడ్డి, కృష్ణంరాజు కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డిపల్లి రాజేష్ లు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై ఇటువంటి ఫేక్ న్యూస్ లు ప్రచారం చేయడం తగదని, ఫేస్బుక్ ఇతర మాధ్యమాలలో అదేపనిగా విష ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇటువంటి పోస్టు పెట్టడం మంచి పద్ధతి కాదని అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు సంబంధించిన వారిని అరెస్టు చేయగలరని డిమాండ్ చేస్తున్నామన్నారు. 20 సంవత్సరాల పైబడి జర్నలిజంలో ఉన్న ముమ్మిడి లక్ష్మణ్ పై ఇటువంటి ఆరోపణలు గతంలో ఎప్పుడు రాలేదని, ప్రజాశక్తి ఉన్నత విలువలకు నిదర్శనంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి గోపీనాథ్, మంగ వెంకట శివరామకృష్ణ, చైతన్య కృష్ణ, మేకల వెంకటరమణ, చిస్టీ, పుర్రె త్రినాద్, రాజు, దొరబాబు, వెంకట రమణ, మాధన్, ముమ్మిడి లక్ష్మణ్, దుళ్ళ శ్రీధర్, గణపతి, శ్రీధర్, రాజ్ కమల్, సత్య, రెడ్డి, వినయ్, శ్రీను, అడప సతీష్, ఫరక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

**- మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 21 నిజం న్యూస్ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి



నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరు చేసే వరకు సిపిఐ పోరాట ఉద్యమం ఆగదు

**- జులైలో సిపిఐ జిల్లా మహాసభలు..**

కాకినాడ, మే 21 (నిజం ప్రతినిధి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో టి అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తాటిపాక మధు లు హాజరయ్యారు. ముందుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ ఇటీవలే మృతి చెందిన దేశ రక్షణ సైనికులకు, హైదరాబాదులో షార్ట్ సర్క్యూట్ లో మృతి చెందిన వారికి,పార్టీ సానుభూతిపరులకు, అమరవీరులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా డేగ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు మత కలాలను సృష్టించడం కొరకు కాశ్మీర్లో హిందువులను టార్గెట్ చేసి చంపడాన్నే సిపిఐ గా ఖండిస్తున్నామని, శత్రు సైన్యాన్ని మెడలు ఉంచడంలో భారత్ కీలకపాత్ర పోషించిందని, ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర వాదుల స్థావరాలపై భారత్ దాడి హర్షించదగిన విషయమే అని ఆయన అన్నారు. అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల మంజూరు చేసే వరకు సిపిఐ పోరాట ఉద్యమం ఆగదని, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలపై ఆందోళన నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉంటుందని, ప్రజల శ్రేయస్సుకై నిరంతరం పోరాట ఉద్యమలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, వందేళ్లు నిండిన సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా వాడ,వాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ, రాష్ట్ర మహాసభలు జరగనున్న నేపథ్యంలో కాకినాడ జిల్లాలో శాఖ, మండల, నియోజకవర్గ, పట్టణ మహాసభలు నిర్వహించి జులై నెలలో15, 16 తేదీలలో సామర్లకోటలో కాకినాడ జిల్లా సిపిఐ జిల్లా మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, సిపిఐ సభ్యత్వం కలిగిన ప్రతి పార్టీ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులను కూడా ఈ మహాసభలకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు కై




వృద్ధులకు,వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు ఎంక్వయిరీ చేసిందని, ఎంక్వయిరీ పేరుతో ఇప్పటికే మంజూరు చేస్తున్న పెన్షన్ లు రద్దు చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని చేపడతామని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ కార్య కార్యకలాపాల నివేదికను తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దిరెట్ల సత్యనారాయణ, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, పెద్దిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటాయి లో పిడుగుపడీ ఒకరు మృతి

కొత్తగూడ మండల రిపోర్టర్ మే 21(నిజం న్యూస్) మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలో పిడుగు పాటు కు గురి ఐ ఏశబోయిన చేరాలు అనే గొర్రెల కాపరి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గ విలపిస్తున్నారు.



# అంతర్జాతీయ యోగ మాసోత్సవ కార్యక్రమంలో కమిషనర్ పీ. శ్రీ హరిబాబు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 21చిలకలూరిపేట :కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు పురపాలక సంఘం నందు అంతర్జాతీయ యోగ మాసోత్సవ కార్యక్రమం మే 21 నుండిజూన్21వరకునిర్వహించనున్నారు.ఇందులో భాగంగాపురపాలక సంఘ కార్యాలయంలో ఉన్న మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మొదటిరోజు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు మాట్లాడుతూ యోగ యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయి అని, శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగుపరుస్తాయనీ పేర్కొన్నారు.యోగా యొక్క సాధారణ అభ్యాసం బలం, వశ్యత మరియు సమతుల్యతను మెరుగుపరుస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్పష్టతను పెంచుతుందనీ తెలిపారు. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక బలం మరియు సమతుల్యతఆరోగ్యంమెరుగుపడతాయి అని తెలియజేశారు.



# కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఘనంగా మినీ మహానాడు

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 21 :కాకినాడ రూరల్ నియోజకవర్గ మినీ మహానాడు కాకినాడ రూరల్ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి (బాబి)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం మహానాడు కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి,కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి ) సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాలులో జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ,కుడుపూడి చిట్టిబాబు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు చిక్కాల దొరబాబు ,కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు వాసురెడ్డి ఏసు దాసు,పిల్లి అనంత లక్ష్మీ మాజీఎమ్మెల్యే కాకినాడ రూరల్ మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్ లు, టిడిపి మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రూరల్ నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ టీడీపీ





కార్యకర్తలు అందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. కార్యక్రమం చివరి వరకు కూడా కార్యకర్తలు నాయకులు అందరూ కుర్చీలకు అతుక్కుపోయినారూ.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి , మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు,పెంకే శ్రీనివాస బాబా, వాసిరెడ్డి ఏసుదాసు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు , సీతయ్య దొర మండల అధ్యక్షుడు, మాసుమెను గంగయ్య యాదవుల సంఘం అధ్యక్షుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు, పితాని అప్పన్న చీడిగ మాజీ సర్పంచ్ ,ఎస్. సి. సెల్ అధ్యక్షులు శ్రీ కొల్లాబత్తుల అప్పారావు , తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు దేశం పార్టీ ఉంటుంది



**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, మే 21,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.సంస్థాగత నిర్మాణమే తెలుగుదేశం పార్టీ పునాది అని,తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు దేశం పార్టీ వుంటుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలో తెలుగు దేశం పార్టీ ఆద్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొల్లురవీంద్ర మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో నాలుగు దశాబ్దాలుగా తెలుగు దేశం పార్టీ ప్రజా ప్రక్షాన నిలిచి పోరాటాలు చేసిందని అన్నారు.పైగా కార్యకర్తలే పార్టీకి వెన్నుముక వంటి వారనీ,కార్యకర్తలకు ఎప్పుడూ పార్టీ అండగా వుంటుందని హామీ ఇచ్చారు.ప్రజాస్వామ్య మైన సిద్ధాంతాలతో ,బలమైన విధి విధానాలతో మార్గదర్శకంగా ముందుకు వెళుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు.రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడినా,అభివృద్ధికి చిరునామాగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు.గ్రామస్థాయి నుండే కమిటీలను ఏర్పాటు చేసి,ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ టిడిపి అని గుర్తుచేశారు.ప్రధానంగా రాజకీయ నాయకులను తయారు చేసే ఖారా నా తెలుగు దేశం పార్టీ అని,ప్రస్తుతం తెలంగాణా ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అన్న విషయాన్ని గుర్తు చేశారు.2014 లో రాష్ట్రం రెండుగా విడిపోయినప్పుడు అధికారంలోకి వచ్చిన టిడిపి రాష్ట్రానికి మేలుచేసే పనులు ప్రారంభిస్తే,2019 లో అధికారంలోకి వచ్చిన వైసిపి రాష్ట్రంలో అరాచకాలు చేసే పనులు చేపట్టిందని ఆరోపించారు. ఒక దశలో అన్యాయంగా నన్ను హత్యకేసులో ఇరికించి,జైలుకు పంపిస్తే నాకు అండగా నిలిచి,వెన్నంటి ఉండి పార్టీ కార్యకర్తలే అని అన్నారు.వారికి జీవితాంతం ఋణబడి ఉంటానని తెలిపారు.అంతే కాకుండా 2024 లో జరిగిన ఎన్నికల్లో బందరు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ మెజార్టీ తో గెలిపించారని కొనియాడారు.వై నాట్ 175 అన్న అది నాయకుడికి ,డజను సీట్లు కూడా రాకుండా పోయాయని ఎద్దేవా చేశారు.అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దూసుకు పోతోందని,త్వరలో విశాఖపట్నానికి ప్రధాని నరేంద్ర మోడీ రాబోతున్నారని,ఈ సందర్భంలో ప్రధాని రెండు లక్షల కోట్లు పెట్టుబడులతో అభివృద్ధి పనులు చేపట్ట బోతున్నారని అన్నారు.అమరావతి పునః ప్రారంభం పనులు 60 వేల కోట్లతో



చేపడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ విధంగా మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే క్షేత్ర స్థాయిలో పార్టీ బలంగా వుండాలని సూచించారు.త్వరలో రానున్న సంస్థాగత ఎన్నికల్లో పార్టీ పూర్తి స్థాయిలో గెలిచేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ,టిడిపి రాష్ట్ర బి.సి.నాయకులు కొనకళ్ళ బుళ్లయ్య,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,పలువురు టిడిపి నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.తొలుత మినీ మహానాడు లో ఏర్పాటు చేసిన టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ కు లేదు

**- అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడిన ఎర్రబెల్లి**
**- అవినీతి చిట్టా విప్పుతాం... జైలుకు పంపుతాం**

తొర్రూరు మే 21(నిజం చెప్పుతాం)నిస్వార్థంగా ప్రజాసేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు,బిల్లా సుధీర్ రెడ్డి లు అన్నారు. ఝాన్సీ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి వారు మాట్లాడారు. ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని,ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు.ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు.డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు.సహాయం పొందినప్పుడు గుర్తుకురాని పౌరసత్వం నీ అవినీతి చుట్టను బయటకు తీసుకొచ్చి ఈ నియోజకవర్గమే కాదు పక్క నియోజకవర్గంలో కూడా రాజకీయపరంగా ఎదుగకుండా కంకణ బదులు అవుతామని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జినుగు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు



పెద్దగాని సోమయ్య, మేకల కుమార్ మాజీ వార్డు కౌన్సిల్ సభ్యులు బీజాల మాధవి, అచ్చిరెడ్డి సోమయ్య శ్రీనివాస్ యూత్ నాయకులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు మే 21 ( నిజం చెప్పుతాం)రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూరాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని, ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన దురదృష్టం అమలు చేసిన పథకాలు ఈరోజు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉషా మహిళా మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల వెంకట చారి,నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య జీనుగా సురేందర్ రెడ్డి, మేకల కుమార్, గుండాల నర్సయ్య,నర్కూటి గజానంద్, మెరుగు మల్లేశం గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి,దొంగరి రేవతి,శీలం హరిత,వెలుగు మహేశ్వరి, తాటికాయల రాణి, అనిత, బోలగాని స్వర్ణ,గిరిధర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి




**- మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 21 నిజం న్యూస్ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మరిపెడ పట్టణంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అప్సర్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రవికాంత్,మరిపెడ పట్టణ యువ నాయకుడు బంక ప్రమోద్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీతేజావత్ అఖిల్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాల పంపిణీ

**-ఆంగ్ల భాషా నైపుణ్యం ఇప్పుడు ఎంతో అవసరం**
**- సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో కాసుల రవికుమార్**






నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 21(నిజం న్యూస్)స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశానికి లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు, ఇంగ్లిష్ అధ్యాపకులు కాసుల రవికుమార్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు నేటి పోటీ యుగంలో ఆంగ్లం ప్రాధాన్యతను వివరించారు.భాష ఏదైనా అర్థం చేసుకుంటూ చదవడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. తను రూపొందించిన గ్లోబల్ ఇంగ్లిష్ గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతప్రమాణాలు పాటిస్తూ త్వరగతిన పాలెం వాగు ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఏటూరునాగారం(ములుగు)మే21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వెంకటాపూర్ మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్మాణం పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలోఇరిగేషన్ ఏఈ ఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, ఆయా సంబంధిత అధికారులు ఉన్నారు.




# గ్రామ పరిపాలిన అధికారిగా పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులందరూతప్పకుండా నియమాలను పాటించాలి

**- అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి.**



ఏటూరునాగారం(ములుగు) మే21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గతంలో పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ శాఖలో చేరడానికి ప్రస్తుతం పలు శాఖలో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు విఆర్ఓలకు సైతం ఈ పరీక్ష నర్వహించదంజరుగుతుందని అర్హులైన వారందరికీ గ్రామాలలో ఉద్యోగ విధులు నిర్వహించడానికిఅర్హులైన అభ్యర్థులు ఈనెల,25-05-2025 రోజున జిపివో పరీక్ష లకు హాజరయ్యే (వి ఆర్ ఓ,వి ఆర్ ఏ అభ్యర్థులందరూ తప్పకుండా కింది నియమాలను అనుసరించి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని అన్నారు.నియమ నిబంధనలు:: హాల్ టికెట్ పైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి ఫోటో పైనప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి సంతకంతో అట్టేస్టెస్ చేయించాలి.లిఅభ్యర్థి నామినల్ రోల్ కోసం తమ వెంట మరొక పాస్ పోర్టు సైజ్ ఫోటో కాపీని తీసుకొని, అట్టి ఫోటో పైన కూడా ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి యొక్క సంతకంతో చేయించి పరీక్షా కేంద్రానికి హాజరు కాగలరు.. (మొత్తం రెండు పాస్ ఫోటోలు. ఒకటి హాల్ టికెట్ పైన %డ% రెండవది ఏవైనా సందేహాలు ఉన్నచో టోల్ఫ్రీనెంబర్9493716990కి కాల్ చేయగలరనిఈ ప్రకటన ద్వారా తెలిపారు.

# జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సస్పెన్షన్

జన్నారం, మే 21, (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం డిప్యూటీ రేంజు ఆఫీసర్ తిరుపతిని విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అబియోగం మేరకు (బుధవారం) ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. జిల్లా జన్నారం రేంజ్ లోని కొత్తూరుపల్లె సమీపాన రిజర్వ్ ఫారెస్ట్ అడవుల్లో గతంలో కొంతమంది గిరిజనులు గుడిసెలు వేసుకోగా, రెండు నెలల క్రితం అటవీశాఖఅధికారులు మూకుమ్మడిగా దాడులు చేసి 22 గుడిసెలను తొలగించారు.

# పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం విఫలమయిందన్న రేవంత్

ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో గట్టిగా వ్యవహరించేందుకు వచ్చిన సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం దేశంలో తొలిసారిగా తామే తిరంగా ర్యాలీ నిర్వహించామని సీఎం గుర్తుచేశారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, ప్రధానమంత్రికి మద్దతుగా నిలవాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆనాడు దుప్పటి కప్పుకుని పడుకున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో పార్టీల ప్రమేయం లేకుండా, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన తెలిపారు. దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు.దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేల్చిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పా

# కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లీష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది.పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది.అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్... 28 మంది మావోయిస్టుల హతం

ఛత్తీస్ గఢ్ అడవులు మరోసారి తుపాకుల గర్జనతో దద్దరిల్లాయి. నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఏకంగా 28 మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నట్టు సమాచారం. మరికొందరు మావోలు గాయపడినట్టు సమాచారం. మాఢ్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి. బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు ఆపరేషన్ లో పాల్గొన్నాయి. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి

# నిద్రపోతున్న ఉద్యోగులను వదిలి, వాస్తవాలను వెలికి తీసిన విలేకరులపై ఎందుకు గుర్రు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, పెనుగొండ రామారావు,మే21,(నిజం చెపుతాం న్యూస్).నిద్దుర పోరా సామి!! నా ముద్దు మురి పాల సామి!!! అనే శీర్షిక నిజం చెబుతాం దినపత్రికలో సోమవారం వచ్చిన వార్తకు మహబూబాబాద్ కలెక్టరేట్ పరిపాలన అధికారి ఒక ప్రకటన జారీ చేశారు. అట్టి ప్రకటనను కూడా ఇక్కడ యధాతథంగా ప్రచురిస్తున్నాం. అయ్యా! జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో సుమారు 40 శాఖలు ఉన్నాయని మీరు అన్నారు. నిజమే మరి! ఈ 40 శాఖలలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ని రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 16 లో మార్కెటింగ్ శాఖ, క్రీడా శాఖ, మరియొక శాఖ ఉన్నాయని తమరికి తెలియని విషయం కాదు. రెండవ అంతస్తులో ఉన్న రూమ్ నెంబర్ 16 జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఉందా? లేదా? కలెక్టరేట్ సముదాయంలో ఉన్న శాఖలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న కార్యాలయాలే అంటారు కదా? ఈ శాఖలు కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో కాకుండా పట్టణంలోనీ వేరే ఒక బిల్డింగ్ లో ఉంటే జిల్లా కలెక్టరేట్ సముదాయము అని పెట్టరు కదా? పూర్తి వివరాల తో మీరు వార్తా కథనాలు పెట్టాలని అన్నారు కదా? మీరన్నట్లు ఆ విధంగా పెట్టవచ్చు, కానీ ఆ ఉద్యోగ సహోదరులు పలుచన కావద్దని వివరంగా పెట్టట్లేదు. మీరు వివరంగా పెట్టమని కోరుతున్నారు కాబట్టి, మీకోసం, ప్రజల కోసం, జిల్లా ఉన్నతాధికారుల కోసం తప్పకుండా వివరాలు తో సహా పెడతాను. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో రెండవ



అంతస్తు లోని రూమ్ నెంబర్ 16 లో మార్కెటింగ్ శాఖ, క్రీడా శాఖ, మరియొక శాఖ, కలిపి మూడు శాఖలు ఉన్నాయి. అందులో జిల్లా క్రీడా కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు ఒకరు, రెండవ వారు జిల్లా మార్కెటింగ్ ఆఫీస్ లోని జూనియర్ అసిస్టెంట్ జైపాల్. వీరు తమదైన శైలిలో తమ ఆఫీసులో నిద్రిస్తున్న వైనాన్ని మేము ప్రచురించిన ఫోటోలో తమరు గమనించే ఉంటారు. ఇక ఒక ఉద్యోగ సహోదరుడు తన సెల్ ఫోను టేబుల్ మీద పెడితే ఉంటుందో, పోతుందో అనే భయంతో తన కడుపు మీదనే పెట్టుకొని చక్కటి నిద్రను అనుభవిస్తున్న శీను తమరు చూసే ఉంటారు. తమరు తెలియజేసిన విధంగా సంబంధిత విభాగం పూర్తి వివరాలు వచ్చాయని అనుకుంటాను. జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఉన్న కార్యాలయం నెంబర్16లో సదరు ఉద్యోగ సహోదరులు నిద్రించే వారిని వదిలిపెట్టి, వార్తను రాసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే పాత్రికేయులది తప్ప సార్. ఈ వార్త అంశాన్ని పక్కాగా స్పష్టమైన వివరాలతో సమాచారం మీకు, జిల్లా ఉన్నతాధికారులకు, ప్రజలకు అందిస్తున్నా%శీ%. ఇక వారిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు అనేది జిల్లా పాలనాధికారి గారికి, మీకు వదిలేస్తున్నా%శీ.

**మే 21, బుధవారం మహబూబాబాద్ జిల్లాకలెక్టరేట్లో నిద్రిస్తున్న ఉద్యోగి అనే వార్త కథనాలు వివిధ దినపత్రికలలో వచ్చిన సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి బుధవారం నాడు ఒక ప్రకటన ద్వారా వివరంగా తెలిపారు..జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో సుమారు 40 శాఖలు ఉంటాయని అందులో వారి వారి కార్యాలయ శాఖ అధిపతులు ఉంటారని, ఈరోజు వార్త కథనం కలెక్టరేట్ విభాగం కాదని ఇతర శాఖలకు సంబంధించినది అని, తెలియజేశారు, కావున సంబంధిత విభాగం పూర్తి వివరాలు రాయాల్సి ఉంటుందని తెలిపారు,ఏ విభాగంలో వివిధ సంఘటనలు జరిగినప్పుడు కలెక్టరేట్ అని రాయడం సబబు కాదన్నారు, ఐడిఓసి అంటే కేవలం రెవెన్యూ విభాగం మాత్రమే కాదు అని, ఇందులో అన్ని శాఖలకు సంబంధించి జిల్లా కార్యాలయాలు ఉంటాయని తెలియజేశారు,అట్టి వార్తాంశం, కథనాలు పక్కాగా స్పష్టమైన వివరాలతో సమాచారం ప్రజలకు అందిస్తే మంచిదన్నారు,**

# కాళేశ్వరం నోటీసులు: కేసీఆర్ బండారం బయటపెడతానన్న ఈటల రాజేందర్

తాను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆ శాఖ కార్యదర్శిగా పనిచేసిన రామకృష్ణారావే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్‌తో విభేదించడానికి అందరూ జంకుతున్న రోజుల్లోనే తాను ఆరు నెలల పాటు ఎలా పోరాటం చేశానో తెలంగాణ సమాజం మొత్తం చూసిందని, కాబట్టి ఇలాంటి నోటీసులకు తాను భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.తనకు ఇంకా కమిషన్ నుంచి అధికారికంగా ఎలాంటి నోటీసులు అందలేదని, ఒకవేళ వస్తే పార్టీ అనుమతి తీసుకుని తప్పకుండా స్పందిస్తానని ఈటల తెలిపారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, వాటి పర్యవసానాల గురించి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరినవారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఒక మంత్రివర్గ ఉపసంఘంలో తాను, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి సభ్యులుగా ఉన్నామని, ఆ కమిటీ కొనసాగుతుండగానే తెరవెనుక ఏం జరిగిందో త్వరలోనే మీడియాకు వెల్లడిస్తానని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజినీర్లే, ముఖ్యమంత్రి చెప్పినట్లుగానే ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నప్పుడు, ఇక మంత్రుల నిర్ణయాలపై ఏం విచారణ చేస్తారని ఈటల నిలదీశారు. తనకు నోటీసులు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభాసుపాలవుతారని ఆయన వ్యాఖ్యానించారు. విచారణ కమిషన్ గడువును పదేపదే ఎందుకు పొడిగిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కమిషన్‌ను నిజంగా ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారా, లేక రాజకీయ బ్లాక్‌మెయిల్ కోసం వాడుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.

# పాకిస్థాన్ లో ట్రెండింగ్ లో రాహుల్ గాంధీ...

ఈ పరిణామం భారత రాజకీయ వర్గాల్లోనూ, మాజీ సైనికాధికారుల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది.గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ సోమవారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఈ ఆపరేషన్ గురించి పాకిస్థాన్ ఆర్మీకి ముందే సమాచారం అందించారని ఆరోపిస్తూ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గతంలో మాట్లాడిన ఓ వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. అంతేకాకుండా, ఈ ఆపరేషన్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సైనిక చర్యకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే పాకిస్థాన్‌కి తెలియజేయడం నేరమని కూడా ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలను పాకిస్థాన్ మీడియా అందిపుచ్చుకుంది. 'ఆపరేషన్ సిందూర్' విఫలమైందని, ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్ భారత్‌ను ఓడించిందని ఆ దేశ మీడియా ఇప్పటికే విస్తృతంగా ప్రచారం చేసుకుంటోంది. భారత దాడుల్లో తమ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నప్పటికీ, వైమానిక రక్షణ వ్యవస్థలు దెబ్బతిన్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం తమ ఓటమిని అంగీకరించడం లేదు. పైగా, భారత్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను, ముఖ్యంగా రాఫెల్ జెట్‌ను కూల్చివేశామని గొప్పలు చెప్పుకుంటోంది. ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందని ప్రశ్నించడంతో, పాకిస్థాన్ మీడియాకు ఇది మరింత ఊతమిచ్చినట్లయింది. రాహుల్ ప్రశ్నలు తమ వాదనలకు బలం చేకూర్చేలా ఉన్నాయని భావిస్తూ, పాక్ మీడియా ప్రత్యేక చర్చా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది.అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇవి నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రవాద స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన తర్వాత, పాకిస్థాన్ ఆర్మీ ప్రతిదాడికి దిగిన సందర్భంలోనే విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ వ్యాఖ్యలు చేశారని విదేశాంగ శాఖ స్పష్టత ఇచ్చింది. "ఆపరేషన్ మొదలైన తర్వాత, మేము కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని పాక్ ఆర్మీకి తెలియజేశాము. ఈ విషయంలో వారు జోక్యం చేసుకోవద్దని సూచించాము. కానీ, పాక్ ఆర్మీ మా సూచనను పాటించలేదు" అని జైశంకర్ చెప్పినట్లు విదేశాంగ శాఖ వివరించింది.మరోవైపు, పలువురు మాజీ సైనికాధికారులు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. ఒకవేళ దాడుల గురించి పాకిస్థాన్‌కు ముందే తెలిసి ఉంటే, మురిడ్కే, బహావల్పూర్ వంటి ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాల్లో ఉగ్రవాదులను ఎందుకు ఉంచుతారని వారు ప్రశ్నిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్'లో వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమైన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లో ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత అమెరికా కూడా పాకిస్థాన్‌కు సమాచారం అందించిందని, అలాగే 2019 బాలాకోట్ దాడుల అనంతరం కూడా భారత డీజీఎంఓ ఆపరేషన్ వివరాలను పాకిస్థాన్‌కు తెలియజేశారని, ఇది ఒక సాధారణ సైనిక ప్రక్రియ అని వారు విశ్లేషిస్తున్నారు. ఇటువంటి సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు సూచిస్తున్నారు.

# తిరుమల భద్రతకు "యాంటీ డ్రోన్" అస్త్రం టీటీడీ బోర్డు కీలక తీర్మానాలు

తిరుమల శ్రీవారి ఆలయ భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఆలయ పరిసరాల్లో డ్రోన్లు పనిచేయకుండా నిరోధించే అత్యాధునిక "యాంటీ డ్రోన్ టెక్నాలజీ"ని వినియోగించాలని తీర్మానించింది. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి, ఆమోదముద్ర వేశారు. సమావేశానంతరం ఈవో జె. శ్యామలరావు మీడియాకు వివరాలు వెల్లడించారు.తిరుమల ఆలయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, డ్రోన్ల ద్వారా ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన యాంటీ డ్రోన్ సాంకేతికతతో పాటు మరికొన్నింటిని పరిశీలించి, అత్యుత్తమమైన దానిని ఎంపిక చేయాలని బోర్డు నిర్ణయించినట్లు ఈవో శ్యామలరావు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండలపై ప్రస్తుతం ఉన్న 68.14 శాతం పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 80 శాతానికి పెంచేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు ప్రభుత్వ అనుమతి లభించిన వెంటనే దశలవారీగా రూ.4 కోట్లు విడుదల చేయనున్నారు. అలాగే, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి, నారాయణవనం, కపిలతీర్థం, నాగాలాపురం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించేందుకు ఆర్కిటెక్ట్‌ల నుంచి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయించారు. తుళ్లూరు మండలం అనంతవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రస్తుతం ఇస్తున్న రూ.60 కోట్లకు అదనంగా మరో రూ.71 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని బోర్డు నిర్ణయించింది. స్విమ్స్‌లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంతో పాటు, నిర్మాణంలో ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. శ్రీవారి సేవ తరహాలోనే "శ్రీవారి వైద్య సేవ"ను కూడా త్వరలో ప్రారంభించనున్నారు.

# ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత


**జూన్ 21న విశాఖకు ప్రధాని మోడీ**
**అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని**
**సాగర తీరంలో ఏర్పాట్లపై హెూంమంత్రి అనిత సమీక్ష**
**అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్ల పరిశీలన**
**సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖ సాగర తీరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితర ఉన్నతాధికారులతో కలిసి హెూంమంత్రి అనిత బీచ్ రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లను ఆమె కూలంకషంగా పరిశీలించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.న ఏర్పాట్లను పరిశీలించిన అనిత

# వైద్య ఆరోగ్య శాఖలో ప్రక్షాళన చేపట్టిన డిఎంహెచ్‌వో డాక్టర్ కోట చలం

**డాక్టర్ కోట చలం డిఎంహెచ్‌గా** సూర్యపేటలో 2021న బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ లో ప్రక్షాళన చేపట్టారు.
డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ అండ్ క్లినికల్ ఎస్టాబ్లేషన్ యాక్ట్ 2010 రూల్స్ అండ్ రెగ్యులేషన్ ప్రకారము తీసుకున్న చర్యలను **నిజం చెపుతాం** ప్రతినిథితో పంచుకున్నారు.
2022 లో జిల్లా వైద్య శాఖ అధికారి స్పెషల్ డ్రైవ్ లో ప్రైమరీ హెల్త్ సెంటర్లో పనిచేయుచున్న ఇద్దరు డాక్టర్స్ హాస్పటల్ టైమింగ్స్ డ్యూటీ చేయకుండా ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తున్నట్లుగా సమాచారం అందడంతో వారిని వివరాలను సేకరించి సస్పెండ్ చేయడం జరిగినట్లు తెలిపారు.
14/6/2022 లో దీప్తి నర్సింగ్ హోమ్ లో లింగ నిర్ధారణ చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఆసుపత్రిని, స్కానింగ్ సెంటర్ ని సీజ్ చేయటం జరిగిందని తెలిపారు.





ACTION INITIATED BY DISTRICT REGISTRATION AUTHORITY UNDER CLINICAL ESTABLISHMENT ACT 2010 RULES & REGULATIONS 2022 SURYAPET SINCE 2021 MARCH:

- In 2022, Special drive was taken up with the instruction from DPHFW. Two medical officers were suspended who were doing private practice during PHC working hours.
- Deepthi Nursing home was seized and Cancellation of Registration Certificate on date.14.06.2022 for alleged fetal sex determination.
- Two illegal abortions were caught red handed in two hospitals on table at Srinidhi nursing home, Suryapet on date. 13.12.2022 and illegal two abortions were caught red handed Sanjevani hospital, Suryapet on date.24.03.2023, FIR was registered against them.
- Supraja Hospital – DR. Supraja MS Gen Sur was performing 100% LSCS, so she was suspended from her services for 15 days on date.15.05.2025.
- Sri.Yashwanth Kumar – Fake doctor, practicing with registration number of other General Surgeon from Coimbatore, at Hrudaya Multi Speciality Hospital, Kodad Registration cancelled on date. 07.05.2024 and FIR was booked.
- Vijaya Hospital, Kodad, Kamala Hospital, HuzurNagar and Nagendar hospital Mattampally seized and Cancellations of Registrations Certificates on date.12.07.2024 were booked for female feticide. Dr.Nagendar was RBSK Medical Officer and he was terminated from services by CFW.
- 12 members' foreign medical graduates were practicing with (MD. Physician) designation. Notices were issued on date.06.04.2022.
- Total fine collected in the 3 years was Rs.11, 48,300/-. (Leven Lakh fourty eight thousand three hundred rupees only) (Rs.2,60,000 + Rs. 8,88,300)

SAI GANESH MULTISPECIALITY HOSPITAL

- Show Cause Notice was issued on date.03.05.2025 after note approval of the Hon'ble Collector and District Magistrate.
- Committee formed by the note order of Hon'ble Collector and District Magistrate on date.13.05.2025
- Enquiry conducted and report given by the committee as follows:

Sri Sai Ganesh Hospital was visited by Dr.KotaChalam, DMHO Suryapet and team, RDO.Suryapet Mr.Venu Madhav, Dr.Anand IMA President, Dr.Eshwaramma, HOD Pulmonology, GMC, Suryapet on date.16.05.2025 @ 3PM as per the note order of the Hon'ble Collector District Magistrate, Suryapet.



6/04/2022 లో విదేశాల్లో చదివి వచ్చిన 12 మంది డాక్టర్స్ కి ఎండి అని పెట్టుకున్నారు. వారు తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో ఎంబిబిఎస్ గా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఇచ్చిన దానికి విరుద్ధంగా ఎండి అని పెట్టుకొని ప్రాక్టీస్ చేస్తున్న వారికి నోటీసులు జారీ చేయడం జరిగినట్లు నిజం చెపుతాం తో పంచుకున్నారు.







## శ్రీ సాయిగణేష్ హాస్పిటల్, శ్రీ కృష్ణ హాస్పిటల్‌ల

## రిజిస్ట్రేషన్ పూర్తిగా రద్దు

సూర్యాపేట జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలలో చట్టవిరుద్ధంగా వైద్యం నిర్వహిస్తున్నట్టు నలుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక వైద్యం బృందం డీఎంహెచ్ఓ, ఆర్డీవో, ఐఎంఏ ప్రెసిడెంట్, సీనియర్ డైరెక్టర్ జిజిహెచ్ ఎంక్వయిరీ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించి నివేదికను కలెక్టర్ కి సమర్పించడం జరిగినదనీ.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్ట ప్రకారం శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ కృష్ణ హాస్పిటల్ లను రిజిస్ట్రేషన్ అనుమతులను ఎంక్వయిరీ కమిటీ ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పూర్తిగా రద్దు చేయడం జరిందని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.




13/12/2022 లో శ్రీనిధి హాస్పిటల్ లో అబార్షన్ చేస్తున్న సమయంలో బెడ్ పై ఉన్న పేషెంట్ ని వివరములు తెలుసుకోగా ఆసుపత్రి డాక్టర్ ప్రమేయం లేకుండా ఆస్పత్రిలో ఆయమ్మతో అబార్షన్ చేపించినట్టు గుర్తించి ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.
24/3/2023 లో సంజీవిని ఆసుపత్రిలో ఫిమేల్ అబార్షన్ జరిగినట్టు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఇట్టి ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.
15/05/2024 న సుప్రజా హాస్పిటల్ లో 100 కి 100% సిజరిన్ ఆపరేషన్లు చేసినట్టు గుర్తించి హాస్పటల్ ని సీజ్ చేయటం జరిగిందని తెలిపారు
07/05/2024 న కోదాడ లో హృదయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను నడిపిస్తున్న యశ్వంత్ కుమార్ అనే నకిలీ వైద్యుని సర్టిఫికెట్స్ ఫేక్ సర్టిఫికెట్ అని నిర్ధారించి ఆసుపత్రి ని సీజ్ చేయటం జరిగిందని తెలిపారు.
12/07/2024న విజయ హాస్పిటల్ కోదాడ కమల హాస్పిటల్, హుజూర్నగర్ నాగేందర్ హాస్పిటల్ మట్టంపల్లి ఈ మూడు ఆస్పత్రి లని ఫిమేల్ అబార్షన్ చేసిన వ్యక్తులకు సహకరించినట్లుగా గుర్తించి పై మూడు ఆసుపత్రులను సీజేసి ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని తెలిపారు.
2021 నుండి ఇప్పటివరకు వివిధ ఆస్పత్రుల పై ఫైన్ రూపంలో 11,48,300 రూపాయలు వసూలు చేయడం జరిగిందని తెలిపారు














20/05/2025 నాటికి సూర్యాపేట పట్టణంలో ఆపిల్ స్కాన్ సీజ్ చేయటం జరిగింది.
సాయి గణేష్ హాస్పిటల్ సీజేయడం జరిగింది శ్రీకృష్ణ హాస్పిటల్ క్లోజ్ చేయడం జరిగింది మరియు శరత్ కార్డ్ సెంటర్ సీజ్ చేయటం జరిగిందని తెలిపారు







నిబంధనలను విరుద్ధంగా, అర్హత లేని డాక్టర్లు వైద్యం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.